**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:179 | volume: 1, Issue:179 | మంగళవారం 27 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00

## దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీకగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ** :77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశరాజధాని ఢిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన అద్భుతమైన పరేడ్ ముగిసిన అనంతరం, ఈ వేడుకలను "దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక"గా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఈ మేరకు సోమవారం ఆయన సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకుంటూ, గణతంత్ర వేడుకల ద్వారా భారతదేశ ప్రజాస్వామ్య బలం, సాంస్కృతిక వారసత్వ సంపద, దేశాన్ని ఏకతాటిపై నిలిపే ఐక్యత స్పష్టంగా ప్రదర్శితమయ్యాయని పేర్కొన్నారు. దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహంతో, గర్వంతో జరుపుకుందని ప్రధాని తెలిపారు. గణతంత్ర దినోత్సవ పరేడ్ భారతదేశ అద్భుతమైన భద్రతా వ్యవస్థను ప్రతిబింబించిందని, దేశ సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యం, పౌరులను రక్షించడంలో ఉన్న అచంచల నిబద్ధతకు ఇది నిదర్శనమని మరో పోస్ట్‌లో వివరించారు. మన భద్రతా దళాలు నిజంగా దేశానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. పరేడ్ ప్రారంభానికి ముందు ప్రధాని మోదీ జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించి దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది గణతంత్ర వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పరేడ్‌లో భారత సైన్యం తొలిసారిగా 'బ్యాటిల్ అర్రే' ఫార్మాట్‌లో తమ యుద్ధ నైపుణ్యాలను ప్రదర్శించింది. స్వదేశీ ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు, వివిధ రాష్ట్రాలు, మంత్రిత్వ శాఖలకు చెందిన శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కర్తవ్యపథ్‌లో కనువిందు చేశాయి. పరేడ్ ముగిసిన అనంతరం ప్రతి ఏటా మాదిరిగానే ప్రధాని మోదీ ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడుస్తూ ప్రజలకు అభివాదం చేశారు. ఆయనను చూసిన ప్రజలు 'భారత్ మాతా కీ జై', 'మోదీ–మోదీ' నినాదాలతో హోరెత్తించారు. రాజస్థానీ సంప్రదాయ తలపాగా, నెమలి ఈకల అలంకరణతో మోదీ తన ప్రత్యేక వస్త్రధారణతో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించారు.

## చైనా మాంజాతో మరో ప్రాణహాని



**హైదరాబాద్** :చైనా మాంజా కారణంగా మరో విషాద ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ నగరంలోని లికూకట్‌పల్లిలిలో ఐదేళ్ల బాలిక ప్రాణాలు కోల్పోయింది. మేడ్చల్ జిల్లా ఖాజీపల్లి నుంచి తండ్రితో పాటు ఇద్దరు కుమార్తెలు ద్విచక్ర వాహనంపై కూకట్‌పల్లికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వివరాల ప్రకారం, వివేకానందనగర్ హైవే వద్ద చైనా మాంజా బాలిక నిష్విక మెడకు చుట్టుకుంది. ఒక్కసారిగా అదుపు తప్పి ఆమె కిందపడిపోయింది. తీవ్ర గాయాలవల్ల బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మాంజా ఎలా అక్కడికి చేరింది, ఎవరు విక్రయించారనే అంశాలపై విచారణ చేపట్టినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. చైనా మాంజా సాధారణ నూలు దారం కాదని అధికారులు మరోసారి హెచ్చరిస్తున్నారు. నైలాన్ లేదా సింథటిక్ పదార్థంతో తయారయ్యే ఈ దారంపై గాజు ముక్కల పొడి పూయడం వల్ల ఇది పక్షుల రెక్కలు, మనుషుల నరాలను కోసేంత ప్రమాదకరంగా మారుతుంది. తెలంగాణ ప్రభుత్వం చైనా మాంజా అమ్మకాలు, వినియోగంపై నిషేధం విధించినప్పటికీ, కొందరు రహస్యంగా విక్రయించడం వల్ల ఇలాంటి ప్రాణాంతక ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌లు వినిపిస్తున్నాయి.

## ఘనంగా కర్తవ్య పథ్‌పై 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్



**న్యూఢిల్లీ** :దేశ రాజధాని న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌పై నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌ను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు ప్రధాన అతిథులు వీక్షించారు. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డర్ లేయెన్ హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరేడ్‌కు హాజరై వేడుకలను తిలకించారు. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు జాతీయ గీతమైన వందే మాతరం 150 ఏళ్ల పూర్తి సందర్భంగా ప్రత్యేక థీమ్‌ను రూపొందించారు. కర్తవ్య పథ్‌ను వందే మాతరం పద్యాలను ప్రతిబింబించే చిత్రాలతో కళాత్మకంగా అలంకరించారు. దేశభక్తి, జాతీయ ఐక్యత స్పష్టంగా ప్రతిఫలించేలా వేదికను తీర్చిదిద్దారు. సైనిక బలాన్ని చాటిచెప్పే విన్యాసాలు, ఆకట్టుకునే శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు పరేడ్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఆత్మనిర్భర్ భారత్ ఆత్మవిశ్వాసం, భారత సాయుధ దళాల శక్తి, శౌర్యాన్ని ప్రతిబింబించేలా ప్రదర్శనలు సాగాయి. ఆపరేషన్ సిందూర్ ప్రదర్శన దేశ సంకల్ప బలాన్ని చాటిచెప్పింది. వికసిత భారత్ లక్ష్యంతో భారత్ సాగిస్తున్న ప్రయాణాన్ని ఈ పరేడ్ ప్రభావవంతంగా ఆవిష్కరించింది. జాతీయ ఐక్యత, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక సామర్థ్యం, అభివృద్ధి దిశగా దేశం ముందుకు సాగుతున్న తీరు 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో స్పష్టంగా కనిపించిందని అధికారులు తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం




**హైదరాబాద్** :తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ముఖ్య నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ రావు కు ప్రత్యేక దర్యాప్తు బృందం నోటీసులు జారీ చేసింది. రేపు జనవరి 27న మధ్యాహ్నం మూడు గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు లను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సంతోష్ రావుకు కూడా నోటీసులు జారీ కావడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. బీఆర్ఎస్ కీలక నేతలకు వరుసగా నోటీసులు అందుతుండటంతో సిట్ దర్యాప్తు వేగం పెరిగిందనే చర్చ జరుగుతోంది. ఈ కేసులో బాధ్యులెవరో తేల్చేందుకు అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. దర్యాప్తు ఎటువంటి మలుపు తిరుగుతుందన్న దానిపై రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది.

## భారత సాయుధ దళాల్లో టోన్బో ఇమేజింగ్ థర్మల్ వ్యవస్థలు



**హైదరాబాద్** :భారత సాయుధ దళాల్లో టోన్బో ఇమేజింగ్ అభివృద్ధి చేసిన ఆధునిక థర్మల్ ఇమేజింగ్ వ్యవస్థలు విస్తృతంగా వినియోగంలోకి వచ్చాయి. సంవత్సరాలపాటు కొనసాగిన విశ్వాసం, కఠినమైన క్షేత్రస్థాయి పరీక్షలు, లక్ష్యసాధనకు అంకితమైన ఇంజినీరింగ్ ఫలితంగానే ఈ మోహరింపులు సాధ్యమయ్యాయని సంస్థ వర్గాలు వెల్లడించాయి. సైనికుల హెల్మెట్‌పై అమర్చే 'స్పార్టన్' థర్మల్ వ్యవస్థల నుంచి, ఆయుధాలపై అమర్చే విస్తృత శ్రేణి థర్మల్ ఇమేజింగ్ సైట్ల వరకు టోన్బో ఇమేజింగ్ పరిష్కారాలు ప్రస్తుతం దళాలకు కీలక ఆపరేషనల్ ఆధిక్యతను అందిస్తున్నాయి. రాత్రి వేళల్లో, తక్కువ దృశ్యమానత ఉన్న పరిస్థితుల్లోనూ శత్రు కదలికలను స్పష్టంగా గుర్తించే సామర్థ్యం వీటివల్ల లభిస్తోంది. ఈ మోహరింపులతో భారత సాయుధ దళాలకు థర్మల్ ఇమేజింగ్ సైట్లను సరఫరా చేసే ప్రముఖ దేశీయ సంస్థగా టోన్బో ఇమేజింగ్ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది. దేశీయ రక్షణ సాంకేతికత అభివృద్ధిలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నారు. గణతంత్ర రక్షణలో భాగస్వాములమవడం పట్ల గర్వంగా ఉందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులోనూ దేశ భద్రతను మరింత పటిష్టం చేసే అధునాతన సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతామని వారు స్పష్టం చేశారు.

## పారా స్పెషల్ ఫోర్సెస్ ఆధునిక బహుళ రంగ ఆపరేషన్ల శక్తి ప్రదర్శన



**న్యూఢిల్లీ** :భారత సైన్యంలో అత్యంత కీలకమైన పారా స్పెషల్ ఫోర్సెస్ తమ బహుళ రంగ ఆపరేషన్ల సామర్థ్యాన్ని తాజాగా ప్రదర్శించాయి. తేలికపాటి స్ట్రైక్ వాహనాల్లో అమర్చిన ఆధునిక సాంకేతిక వ్యవస్థలతో నిఘా, దాడి, రక్షణ అంశాలను సమన్వయంగా నిర్వహించే శక్తిని ఈ ప్రదర్శన ద్వారా స్పష్టంగా చాటిచెప్పాయి. ఆధునిక యుద్ధ పరిస్థితులకు అనుగుణంగా సైన్యం ఎలా రూపాంతరం చెందుతోందో ఈ దృశ్యం ప్రతిబింబించింది. నిఘా, డ్రోన్ యుద్ధం, కౌంటర్ డ్రోన్ సామర్థ్యాలు ఈ వాహనాల్లో కీలకంగా ఉన్నాయి. శత్రు డ్రోన్లను గుర్తించి అడ్డుకునే వ్యవస్థలు, కౌంటర్ అన్‌మాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ ద్వారా ప్రతిదాడి చేసే సాంకేతికతను పారా స్పెషల్ ఫోర్సెస్ వినియోగిస్తున్నాయి. డ్రోన్లను ప్రయోగించడం, గాల్లోనే తిరుగుతూ లక్ష్యాన్ని ఛేదించే లోయిటరింగ్ మునిషన్స్ వినియోగం ద్వారా యుద్ధ రంగంలో ఆధిక్యం సాధించే అవకాశాలు మరింత పెరిగాయి. ఫైర్ పవర్ పరంగా కూడా ఈ యూనిట్లు అత్యంత శక్తివంతంగా మారాయి. విస్తృత ప్రాంతంలో ప్రభావం చూపే ఆయుధాలతో వాహనాలను సన్నద్ధం చేశారు. యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైళ్లు, మీడియం మెషిన్ గన్లు, హెవీ మెషిన్ గన్లతో కూడిన ఈ లైట్ స్ట్రైక్ వాహనాలు యుద్ధభూమిలో వేగంగా కదిలే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఈ ప్రదర్శన ద్వారా పారా స్పెషల్ ఫోర్సెస్ ఆధునిక యుద్ధంలో అవసరమైన సమగ్ర సామర్థ్యాన్ని మరోసారి నిరూపించాయి. భూభాగం, గగనం, సాంకేతికత అన్నింటినీ సమన్వయం చేస్తూ ఆపరేషన్లు నిర్వహించగల శక్తి భారత సైన్యానికి మరింత బలం చేకూర్చనుందని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## వేములవాడ పట్టణం 26వ వార్డులో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ



**వేములవాడ, జనవరి, 26:(మన వార్త)**వేములవాడ పట్టణంలోని 26వ వార్డులో భారతీయ జనతా పార్టీ పట్టణ కిషన్ మోర్చా అధ్యక్షులు మామిండ్ల లక్ష్మీరాజం అమర్ష ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు...ఈ కార్యక్రమానికి 26వ వార్డుకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనివేడుకలనువిజయవంతం చేశారు....ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ప్రతాప.రామకృష్ణ,పట్టణఅధ్యక్షులు, రాపల్లి.శ్రీధర్, ఎస్సీ.మోర్చా, అధ్యక్షులు,సంటి.మహేష్,సగ్గు.రాహుల్, నామాల.శేఖర్ తదిత రులు పాల్గొన్నారు.

## జగదంబ తండా గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) జనవరి 26** సిరికొండ మండలం జగదాంబ తండా గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు, గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ మలావత్ సుగుణ గారు జాతీయ పథకాన్ని ఎగరవేసి, అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు, ఈ వేడుకలు నూతన పాలకవర్గం మరియు వీడీసీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు అంగన్వాడీ టీచర్లు గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్ యూత్ సభ్యులు మహిళా సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు, అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు, ఎంపీపీ ఎస్ పాఠశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు, అదేవిధంగా విద్యార్థులకు వాటర్ బాటిల్స్ బహూకరించారు,

## బంజారా భవనంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) జనవరి 26** సిరికొండ మండల కేంద్రంలో బంజారాభవనంలో 77వ ఘనా తంత్ర దీనోత్స వం సందర్భంగా జెండా ఎగురవేసి నా మండల బంజారా అధ్యక్షులు రూప్సింగ్ నాయక్ సిరికొండ గారూ శివాజీ నాయక్ గణేష్ నాయక్ రాజు భాస్కర్ సంతోష్ వల్య శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త ) జనవరి 26** సిరికొండ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం, మరియు పోలీస్ స్టేషన్, మహిళా సమైక్య భవనం, అటవీ శాఖ, పాఠశాల ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మనోహర్ రెడ్డి, ఎంపీఓ తారాచంద్, తహసిల్దార్ రవీందర్ రావు, డిప్యూటీ తాసిల్దార్ గంగాధర్, ఆర్ ఐ నాగన్న, మహిళా సువర్ణ, సిరికొండ పోలీస్ స్టేషన్ ఎస్సై జె.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...



**చిన్న శంకరంపేట జనవరి 26 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మాలతి స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ తారాసింగ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దామోదర్ వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ ఇందిరా గాంధీ పథకం కార్యాలయం వద్ద ఏపీఎం రాములు ఈజీఎస్ కార్యాలయం వద్ద ఎంపీడీవో దామోద,ర్ మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ పుష్పవేణి, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల వద్ద ప్రిన్సిపల్ గీత, తెలంగాణ మోడల్ పాఠశాల వద్ద ప్రిన్సిపల్ వాణి, గ్రంథాలయ కార్యాలయం వద్ద లైబ్రేరియన్ గణేష్, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ చంద్రశేఖర్, సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఉపసర్పంచ్ భాను ప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీప్లా రాథోడ్, తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సానా సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు పట్లూరి రాజు, జాతీయ పతాకావిష్కరణ చేశారు, తెలంగాణ మోడల్ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, శ్రీ సాయి విద్యాలయం విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషాధారణతో గ్రామ పురవీధులలో ర్యాలీగా వచ్చి పతాక ఆవిష్కరణలో పాల్గొన్నారు, విద్యార్థుల వేషధారణలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మంచినీటి సమస్య తీర్చేందుకు మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వచ్చిన అతిథులకు వందన సమర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తహశీల్దార్ మాలతి మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగిందని ఒక పండుగ వాతావరణంలో నిర్వహించడం జరిగిందని మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పలు ప్రైవేటు కార్యాలయాల వద్ద సైతం పతాకావిష్కరణ చేసుకోవడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రభుదాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, ఏపీవో రాజ్ కుమార్, శ్రీమాన్ రెడ్డి, లక్ష్మారెడ్డి,రామకృష్ణయ్య కుమార్ గౌడ్, రాజు రెడ్డి, ఎడ్ల కిష్టయ్య, రమేష్ గౌడ్, దుర్గపతి, మండల సమైక్య మహిళా అధ్యక్షురాలు సౌజన్య, సి సి యశోద, శ్రీనివాస్, చిరంజీవి, రవి, బలరాం రెడ్డి, తోపాటు వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి నగర్ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 26 మన వార్త :**అల్వాల్ సర్కిల్ 191 మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ బోజీ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మధుసూదన్, జాయింట్ జనరల్ సెక్రెటరీ జనార్ధన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ రైమత్ ఉల్లా, ట్రెజరర్ హరి, జొన్న బండ ప్రెసిడెంట్ విష్ణు పాల్గొన్నారు. అలాగే నరసింహారెడ్డి, సంపత్ రావు, రాజలింగం కాలనీ అభివృద్ధికి మార్గదర్శకులుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం భారత రాజ్యాంగం అందించిన విలువలు, ప్రజాస్వామ్య ప్రాముఖ్యతపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగ స్ఫూర్తితో కాలనీ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## న్యాయమే లక్ష్యం, సేవే స్వభావం పోలీసు శాఖ సంకల్పం



**–సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...**

**ఎల్కతుర్తి, జనవరి 26 మన వార్త ప్రతినిధి**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ పులి రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సీఐ పులి రమేష్, ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం మన దేశ స్వాతంత్ర్యానికి, రాజ్యాంగ విలువలకు ప్రతీకగా నిలిచిన గొప్ప దినమని పేర్కొన్నారు. ఈ రోజు మనం గర్వంగా, గౌరవంగా జరుపుకుంటున్న గణతంత్ర దినోత్సవం త్యాగం, ధైర్యం, కర్తవ్యబద్ధతలను ప్రతి పౌరుడికి గుర్తు చేస్తుందని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించారని, వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిదేనని, ముఖ్యంగా పోలీసు విభాగంపై అది మరింత గొప్ప బాధ్యతగా ఉందని స్పష్టం చేశారు. పోలీస్ అనేది కేవలం చట్టాన్ని అమలు చేసే శాఖ మాత్రమే కాదని, ప్రజల రక్షణే పోలీసుల ప్రధాన ధ్యేయమని అన్నారు. "న్యాయమే మా లక్ష్యం  సేవే మా స్వభావం" అనే నినాదంతో ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందిస్తూ, చట్ట పరిరక్షణను నిష్పక్షపాతంగా, నిజాయితీగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి పోలీసుపై ఉందని పేర్కొన్నారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని, వారి సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు మరింత దగ్గరగా, మరింత నిబద్ధతతో పనిచేసి దేశానికి గర్వకారణంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన మీడియా మిత్రులకు, పోలీస్ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.
జై హింద్డ జై భారత్డ అని నినదించారు.

## గుగ్గిళ్ల సబ్ స్టేషన్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన

### గుగ్గిళ్ల లైన్ మెన్ మల్లయ్య



**బెజ్జంకి,జనవరి 26(మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ గ్రామంలో గల 33/11కేవి సబ్ స్టేషన్ లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గుగ్గిళ్ల లైన్ మెన్ మల్లయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పరాయి పాలనను అంతమొందించెందుకు,తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి వీరోచితంగా పోరాడి రక్తాన్ని చిందించిన గొప్ప మహనీయుల త్యాగ ఫలితమే నేడు మనకి లభించిన స్వాతంత్రమనీ, అలాంటి గొప్ప మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు కొనసాగించాలని తెలిపారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ లైన్ మెన్ మేడిపల్లి నరేష్, వి డబ్ల్యూ శ్రావణ్, సబ్ స్టేషన్ ఆపరేటర్స్ ఆంజనేయులు, రాజు, చందు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువల పరిరక్షణే గణతంత్ర దినోత్సవ లక్ష్యం

**–ఎల్కతుర్తిలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...**



**ఎల్కతుర్తి, జనవరి 26 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం మన దేశ రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతి భారతీయుడికి గుర్తు చేసే మహత్తర దినమని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి మౌలిక హక్కులను దేశ ప్రజలకు అందించేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన కొనియాడారు. కుల, మతాలకు అతీతంగా "నా దేశం నా బాధ్యత" అన్న భావనతో ప్రతి ఒక్కరూ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యదర్శి ఏర్రగొల్లా శ్రీనివాస్ యాదవ్, మండల సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు, బీజేవైఎం నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాశీపురం హౌసింగ్ సొసైటీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 26 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ 191 డివిజన్ పరిధిలోని మచ్చ బొల్లారం కాశీపురం హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాశీపురం హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మహిపాల్ రావు మాట్లాడుతూ, కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై దృష్టి సారించారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్లు, రోడ్ల దుస్థితి, పార్క్ అభివృద్ధి వంటి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీ సొసైటీ సభ్యులను శాలువాలతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. గణతంత్ర దినోత్సవం దేశ ఐక్యత, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీక అని పేర్కొంటూ, కాలనీ అభివృద్ధిలో ప్రతి సభ్యుడు భాగస్వామిగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ రమేష్, జనరల్ సెక్రెటరీ అరుణ్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ సంతోష్, జాయింట్ సెక్రెటరీ అజిత్ రావుతో పాటు కాలనీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రావుట్ల సర్పంచ్ కోడిగేలా రాజకుమార్



**నిజామాబాద్ జిల్లా సిరికొండ (మనవార్త )జనవరి 26**సిరికొండ మండలం రావూట్ల గ్రామ సర్పంచ్ కోడిగేలా రాజుకుమార్ తన పాలక వర్గంతో జెండా అవుష్కరించారు. సిరికొండ మండల గ్రామ ప్రజలకు రావూట్ల గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి 77 వ ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు సర్పంచ్ కోడిగేలా రాజుకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు. గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం భారత ప్రజాస్వామ్య గర్వోత్సవం




**–లీనా వారణాసి ప్రిన్సిపాల్, బెథనీ అకాడమీ...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, జనవరి 26 మన వార్త** :అల్వాల్లోని బెథనీ అకాడమీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ లీనా వారణాసి ఆధ్వర్యంలో బోధనా సిబ్బంది సమన్వయంతో నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ జెండాలను చేతబట్టి ర్యాలీగా పాఠశాల నుంచి బయలుదేరి, సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద దేశభక్తి నినాదాలు చేశారు. జై హింద్", భారత్ మాతా కీ జై" వంటి నినాదాలతో పరిసర ప్రాంతాలు దేశభక్తి భావాలతో మార్మోగాయి. ర్యాలీ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సేవ పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ, భారత రాజ్యాంగం అందించిన విలువలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దేశభక్తి భావాలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించిందని నిర్వాహకులు తెలిపారు.

# గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహణ

**-మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్న పలు జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 26 మన వార్త :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన పలు జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొని, దేశభక్తి భావాలను ప్రజల్లో మరింతగా నాటారు.మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ కార్యాలయం, మౌలాలి డీసీ కార్యాలయం, అల్వాల్ డీసీ కార్యాలయాలలో నిర్వహించిన అధికారిక జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం మల్కాజ్‌గిరి చౌరస్తా, అల్వాల్ మీసేవ సెంటర్, అంబేద్కర్ నగర్, ఓల్డ్ ఆల్వాల్, రాజీవ్ గాంధీ నగర్, ఇందిరా నగర్ ప్రాంతాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలతో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించిందని, ఆ విలువలను కాపాడుకుంటూ ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.గణతంత్ర దినోత్సవం దేశ ఐక్యత, సమానత్వం, స్వేచ్ఛలకు ప్రతీకగా నిలుస్తుందని, రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు.పలు కాలనీల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాలలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తూ దేశభక్తి నినాదాలతో ఉత్సాహాన్ని ప్రదర్శించారు. యువత, విద్యార్థులు, కాలనీ వాసులు ఈ వేడుకల్లో చురుకుగా పాల్గొనడం విశేషంగా కనిపించింది.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మల్కాజ్‌గిరి జోనల్ కార్యాలయ సిబ్బంది, స్థానిక కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**-అల్వాల్‌లో దేశభక్తి వెల్లువ...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా,జనవరి 26 మన వార్త :**భారత గణతంత్ర రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవాన్ని అల్వాల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా, దేశభక్తి వాతావరణంలో నిర్వహించారు. స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను మరింత స్మరణీయంగా మార్చారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన పాల్గొనడం ద్వారా కార్యకర్తల్లో నూతన ఉత్సాహం, ప్రేరణ కలిగిందని పాల్గొన్నవారు తెలిపారు.పలు ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలు అల్వాల్‌లోని రాజీవ్ గాంధీ సర్కిల్, ఎంజే నగర్, సప్తగిరి ఎన్క్లేవ్, గోపాల్ నగర్ సర్కిల్, జీఎంఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా ప్రాంతాల ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవానికి ఘనత చేకూర్చారు. "జై హింద్", "భారత్ మాతా కీ జై" నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి.ప్రముఖ నేతల పాల్గొనడం ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ రెడ్డి, సురేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, సి.ఎల్. యాదగిరి, సురేష్, ఉదయ్ కుమార్, భాస్కర్, బల్వంత్ రెడ్డి, నాగేశ్వర రావు, సూర్యకిరణ్, రాజా నరసింహా రెడ్డి, కృష్ణ గౌడ్, సంజీవ, రఘు, బీఎన్ రమేష్, శివ, శకుంతల నాయుడు, బబిత, లక్ష్మి జ్యోతి, లలిత, కొండల్ రెడ్డి, స్వామి దిడ్డ, సంపత్ యాదవ్, నరేష్, కేబుల్ శేఖర్, మధుసూదన్ గౌడ్, నవీన్, విష్ణు, లడ్డు పటేల్, సందీప్ రెడ్డి, సుధాకర్, సుదర్శన్ రెడ్డి, వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ శ్రేణుల భారీ హాజరు ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్, బీసీ సెల్, మహిళా కాంగ్రెస్ బృందం, ఎన్ఎస్‌యూఐ నాయకులతో పాటు భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. దేశ ఐక్యత, సమగ్రత, రాజ్యాంగ విలువలపై నేతలు ప్రసంగిస్తూ, గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు.దేశ సేవే లక్ష్యంగా ముందుకు సాగాలి ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలను గుర్తుంచుకుని ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత పాత్ర అత్యంత కీలకమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో దేశభక్తి భావాలు మరింత బలపడినట్లు నిర్వాహకులు తెలిపారు.

# 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజన్న ఆలయ ఉద్యోగులకు బెస్ట్ ఎంప్లాయీ అవార్డులు



**వేములవాడ జనవరి 26 (మన వార్త)**రాజన్న సిరిసిల్ల జిల్లా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా బెస్ట్ ఎంప్లాయి అవార్డులు ప్రదానం చేశారు. ఈ అవార్డులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఐపీఎస్, సిరిసిల్ల పరేడ్ గ్రౌండ్లో ఉద్యోగుల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు గోపన్న గణేష్, ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, ఏఈఓ జి. అశోక్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ యాదవ్,లను బెస్ట్ ఎంప్లాయి అవార్డులతో సత్కరించారు.అవార్డులు అందుకున్న అనంతరం ఆలయానికి వచ్చిన ఉద్యోగులను ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి శుభాకాంక్షలు తెలియజేసి, వారి సేవలను అభినందించారు.ఈ అవార్డులు ఆలయ ఉద్యోగుల్లో మరింత సేవాభావం, బాధ్యతాయుతమైన పనితనాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.

## హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్ .ఎస్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



**వేములవాడ జనవరి 26 (మన వార్త)** వేములవాడ జడ్.పి. హెచ్.ఎస్ హైస్కూల్ లో హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఎస్ ఎస్ సి బోర్డ్ ఎగ్జాంలో మంచి మార్కులు సాధించాలని రాజన్న సిరిసిల్ల జిల్లాకుమంచిపేరుతీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమానికి సహకరించిన జడ్.పి. హెచ్.ఎస్ ఉపాధ్యాయ బృందానికి ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్న సంకల్పంతో సమాజ అభివృద్ధికి, తమ వంతు పాత్రగా సమాజసేవే లక్ష్యంగా హరి హర చారిటబుల్ ట్రస్ట్ ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జడ్.పి. హెచ్.ఎస్ హైస్కూల్ టీచర్స్, హరిహర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బండ వేణు, సింహాచలం హరీష్, రమేష్, ఓదెల నరేష్, చేకూర్తి నవీన్, శ్రీను, అనిల్, పాల్గొన్నారు

# రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నూతన పాలకవర్గానికి ఘన సన్మానం





**బెజ్జంకి జనవరి 26(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని రాక్ స్టార్ యూత్ అధ్యక్షులు చెప్యాల రాజు జాతీయ జెండాని ఆవిష్కరించారు.అనంతరం రాక్ స్టార్ యూత్ సభ్యులు పదవ తరగతి, 9వ తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు ఓఆర్ఎస్ (డబ్బాలు),పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేసి,విద్యార్థులు ఏదైనా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానికి అనుగుణంగా చదువుకోవాలని సూచించారు.అనంతరం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో నూతనంగా ఎన్నికైన నూతన సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు సభ్యులను,పంచాయతీ కార్యదర్శినీ రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య, ఉప సర్పంచ్ దుగ్యానీలావణ్య, పంచాయతీ కార్యదర్శి వంశీధర్,వార్డు సభ్యులు కొంకటి సంపత్ ,కొంకటి కుమార్, కొంకటి సురేష్,దూశెట్టి రాజిరెడ్డి,పోతు భూలక్ష్మి, ర్యాకం అనిత, గుగ్గిళ్ల లావణ్య, సీత రేణుక,రాక్ స్టార్ యూత్ సభ్యులు దుగ్యాని మోహన్,టైలర్ రాజు,చిట్టి సంపత్,కట్ట రాజమౌళి,సీత శ్రీకాంత్, పోతురాజు, కేశవులు,మహబూబ్, కుమార్ ప్రేమానంద్ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు....



**వేములవాడ జనవరి 26 (మన వార్త)** వేములవాడ కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్వతంత్ర సమరయోధుల వేషధారణతో అందరిని ఆకట్టుకున్నారుకిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ ప్రిన్సిపల్ ధరక్షన్ వసూపియా జెండా పతాక ఆవిష్కరణ చేశారు అనంతరం దేశభక్తి గేయాలు పాడారు, గణతంత్ర దినోత్సవం పై ఉపన్యాసాలు ఇచ్చారు అనంతరం ఆటల పోటీలలో బహుమతులు గెలుచుకున్న వారికి వేములవాడ సబ్ రిజిస్టర్ విజయ్ భాస్కర్, కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ నరాల దేవేందర్ చేతుల మీదగా బహుమతుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు తదుపరి విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు.

# పీఎంపీ అసోసియేషన్ భవనంలో 77వ గణతంత్ర జాతీయ జెండా వేడుకలు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) జనవరి 26**సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన రుమాండ్ల శ్రీనివాస్ ప్రస్తుతం సిరికొండ మండల్ అసోసియేషన్ లో పి.ఎం.పి మండల అధ్యక్షులుగా బాధ్యతలు కొనసాగిస్తున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత శ్రీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి స్మరించుకుంటూ 1950 జనవరి 26 మన దేశానికి రాజ్యాంగం అమలులోనికి వచ్చింది అదే రోజు భారత్ సార్వభౌమ ప్రజాస్వామ్య దేశంగా అవతరించింది. మన రాజ్యాంగం మనకు హక్కులతో పాటు కర్తవ్యాలను కూడా నేర్పిస్తుంది,ఐక్యత సమానత్వం అనే విలువలతో ముందుకు సాగుతుంది. అందరికీ 77వ గణతంత్ర శుభాకాంక్షలు తెలియజేస్తూ. పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పీఎంపీ మండల అధ్యక్షులు శ్రీ రుమాండ్ల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు శ్రీ లక్ష్మీరాజ్యం గారు, ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వహీద్, సభ్యులు లింబాద్రి,ఏ. శ్రీనివాస్, మోహన్, కే. రమేష్, పి.సుధాకర్, పి. రమేష్, యస్. రమేష్, శ్రీనివాస్, మోహన్,ప్రణీత్ కిరణ్, అభిషేక్, సురేష్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...



**నార్సింగి, జనవరి 26 ( మన వార్త ప్రతినిధి )** నార్సింగి మండల వ్యాప్తంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గ్రేస్ బాయి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రీతీ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సృజన, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎం.ఏ.ఓ భరత్ కుమార్, మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల తో పాటు గ్రామ పంచాయతీలలో, పాఠశాలల లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం.ఏ.ఓ భరత కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత గొప్ప రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని అన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ విలువలకు కట్టుబడి, రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, సహోదర భావం తో జీవిస్తూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని, దేశానికి ప్రపంచం లోనే అగ్ర స్థాయికి తీసుకొని వెళ్లాలని పిలుపునిచ్చారు.

# అల్వాల్‌లో దేశభక్తి వెల్లువ



**-చిట్టి ఝాన్సీ లక్ష్మీబాయిగా ఆకట్టుకున్న మహాశ్వేత (ఖుషి)...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 26 మన వార్త :**భారత గణతంత్ర రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అల్వాల్ పరిధిలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో చిన్నారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా అల్వాల్‌కు చెందిన మహాశ్వేత (ఖుషి) అనే నర్సరీ విద్యార్థిని దేశభక్తి భావాలను ప్రతిబింబిస్తూ అందరి మనసులు దోచుకుంది.లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో నర్సరీ చదువుతున్న మహాశ్వేత, ఈ సందర్భంగా వీర వనిత ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో పాల్గొని ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. సంప్రదాయ దుస్తులు, చేతిలో ఖడ్గం, ధైర్యాన్ని చాటే ముఖాభినయంతో ఆమె ఝాన్సీ రాణిని తలపించేలా కనిపించింది. చిన్న వయసులోనే స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసేలా చేసిన ఈ ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మహాశ్వేత ఝాన్సీ లక్ష్మీబాయి పాత్రను ధరించి నిలబడటం ద్వారా దేశభక్తి, ధైర్యం, దేశ సేవ వంటి విలువలను చాటింది. ఆమె వేషధారణను చూసిన స్థానికులు, పెద్దలు, యువత హర్షం వ్యక్తం చేస్తూ చిన్నారిని అభినందించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మాట్లాడుతూ, చిన్నారుల్లో ఇలాంటి దేశభక్తి భావాలు పెంపొందించడం భవిష్యత్ తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను చిన్ననాటి నుంచే పిల్లలకు పరిచయం చేయడం ద్వారా దేశంపై ప్రేమ, గౌరవం పెరుగుతాయని వారు అభిప్రాయపడ్డారు.గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మహాశ్వేత (ఖుషి) చేసిన ఈ ప్రదర్శన చిన్నారుల్లో దాగున్న ప్రతిభకు నిదర్శనంగా నిలిచి, అల్వాల్ ప్రాంతంలో ప్రత్యేక చర్చకు దారితీసింది. ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి భావాలు మరింత బలపడినట్లు నిర్వాహకులు తెలిపారు.

## వేములవాడ రూరల్ పోలీస్ ల ఉత్తమ సేవలకు ప్రశంస పత్రాలు -పని తీరు భేష్



**వేములవాడ జనవరి 26 (మన వార్త)**వేములవాడ రూరల్ పోలీస్ ల ఉత్తమ పనితీరు కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ మహేష్ బి గితే మరియు జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ ప్రశంస పత్రాలు అందించారు.వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం, కానిస్టేబుల్ లు రాజశేఖర్, తిరుపతి, వెంకటేష్ ల ఉత్తమ పని తీరుకు ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

# గణతంత్ర వేడుకలు, ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఎల్కతుర్తి జనవరి 26 మన వార్త ప్రతినిధి** మండలంలోని చింతలపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బొంకూరి రజిత ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలు ప్రజాస్వామ్య ప్రాధాన్యతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను గ్రామ సర్పంచ్ బొంకూరి రజిత ఉపసర్పంచ్ దాసరి రాజేందర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రభుత్వ అధికారులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు బొంకూరి వంశీ అడ్డూరి అనిల్ చిలుముల ప్రమోద్ అడ్డూరి శ్రీకాంత్ ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపాల్ అంగన్వాడి టీచర్ సుకినే మాలతి గ్రామ కార్యదర్శి సతీష్ కారోబార్ కుడితాడి రవీందర్ ఫీల్డ్ అసిస్టెంట్ మైస కిరణ్ గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులు



**రాయపోల్ మండల్ ఆరేపల్లి 26 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా ఆరేపల్లి గ్రామానికి చెందిన రెడ్డమైన రాజు ఇటీవల గుండెపోటుతో మరణించడం జరిగింది 2009 - 2010 వ సంవత్సరం 10 వ తరగతి పూర్వ విద్యార్థులు పెట్టమైనా రాజు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం 40,000 అందజేశారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చిన్ననాడు చదువుకున్న మిత్రులం అందరం కష్ట సుఖాలు పాలుపంచుకుంటామని, మా మిత్రుడు మా నుండి దూరమైనందుకు బాధగా ఉందని వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని రాబోయే రోజుల్లో అందరం కలిసి ఉ ంటామని అన్నారు

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**-జెండాను ఆవిష్కరించిన అధ్యక్షులు మమ్మద్ రఫీక్.....**

**వేములవాడ,జనవరి 26 (మన వార్త)**వేములవాడ పట్టణంలోని టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్



క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రిపబ్లిక్ డేను పురస్కరించుకుని టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ సభ్యులు మొహమ్మద్ రఫీ మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు ఆంగ్లేయులతో కొట్లాడి ప్రాణాలను అర్పించి స్వాతంత్రాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం అనంతరం డాక్టర్ బీ.ఆర్. అంబెడ్కర్ సారధ్యంలో రాజ్యాంగం రూపకల్పన చేశారని తెలిపారు. రాజ్యాంగం అమలైన రోజు సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మహనీయులు డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించి తమ హక్కుల సాధన కోసం పోరాటం చేసె ఆయుధాన్ని భారత పౌరులకు ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెంజు ప్రధాన కార్యదర్శి అజీమ్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు, సీనియర్ జర్నలిస్టు సయ్యద్ రసూల్, నేరెళ్ల కమలాకర్, షేక్ రియాజ్, విష్ణు, గంగాధర్, దెబ్బేటి ప్రవీణ్, షబ్బీర్, వేణు, జబ్బర్, పంపరి నాగరాజు,,ప్రసాద్ ఆసిమ్, ఫహద్,సాయి,కమటాల విజయ్, జునైద్ శ్రీధర్, నయిమొద్దీన్ ఇమ్రాన్, వేణు, సంతోష్ పాల్గొన్నారు.

## కేశవపట్నం కానిస్టేబుల్ కు ప్రశంసా పత్రం..



**శంకరపట్నం:జనవరి26(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న ఎం,ఎం, స్వామి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. విధుల పట్ల బాధ్యతాయుతంగా పనిచేస్తూ పోలీస్ అధికారులు,ప్రజల నుండి మన్ననలు పొందిన స్వామి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంస పత్రం అందుకోవడం పట్ల ప్రజలు,అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## ముస్తాబాద్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ముస్తాబాద్ మన వార్త జనవరి 26** ముస్తాబాద్ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రామ్ చందర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై గణేష్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లచ్చాలు, గ్రామపంచాయతీలో సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ అంజిరెడ్డి, పతాకఆవిష్కరణ చేశారు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

## తిమ్మాయపల్లి గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**బెజ్జంకి, జనవరి 26( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని తిమ్మాయపల్లి గ్రామంలోనీ గ్రామపంచాయతీ ఆవరణలో 77వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని,జాతీయ పతాకాన్ని గ్రామ సర్పంచ్ దానబోయిన సత్యవ్వ ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, జాతీయ సమైక్యతను, సమగ్రతను పరిరక్షిస్తూ, ప్రతి ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ శుభదినం సందర్భంగా గ్రామ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చాడగొండ పుశవ్వ,వార్డ్ మెంబర్లు రాజు, మ్యాకల శ్రీను, ప్రదీపు,సంధ్య, శ్రీలత,ఎల్లవ్వ,సి ఏ రేణుక కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భద్రాచలంలో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహణ

**- రాజ్యాంగమే భారత బలము బి. రాహుల్. ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఏ...**

**భద్రాచలం, జనవరి 26. (మన వార్త ప్రతినిధి).**భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950



జనవరి 26 నాటి చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, ఐ.ఏ.ఎస్. తెలిపారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, వివిధ పాఠశాలల విద్యార్థుల పరేడ్‌ను తిలకించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యానికి తమ ప్రాణాలను అర్పించిన మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్, విప్లవ వీరులు అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ ల త్యాగాలు భారతదేశానికి శాశ్వత ప్రేరణ అని అన్నారు. ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన భారత రాజ్యాంగం మన గర్వకారణమని పేర్కొన్నారు. గిరిజన అభివృద్ధికి ఐటిడిఏ కీలక పాత్ర దట్టమైన అటవీ ప్రాంతాల్లో సంప్రదాయ జీవన విధానంతో జీవిస్తున్న గిరిజనుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా భద్రాచలం ఐటిడిఏ పనిచేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఐటిడిఏ ద్వారా విజయవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. భద్రాచలంలోని గిరిజన మ్యూజియాన్ని ఇప్పటివరకు 1.5 లక్షల మంది సందర్శకులు సందర్శించగా, రాష్ట్ర స్థాయిలో బెస్ట్ అవార్డు అందుకోవడం గర్వకారణమని తెలిపారు. అంతకుముందు గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులకు శ్రీ బి. రాహుల్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థాన కార్యాలయంలో కార్యనిర్వాహణాధికారి కె దామోదరరావు, మరియు ఏ.ఎస్.పి కార్యాలయంలో జాతీయ పతకములను ఆవిష్కరించారు.

## జర్నలిస్టులపై దాడులకు నిరసనగా జాతీయ రహదారిపై రాస్తారోకో



**శంకరపట్నం:జనవరి26(మనవార్త ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు నిరసనగా శంకరపట్నం మండలం కేశవపట్నంలో శంకరపట్నం జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై సోమవారం రాస్తారోకో చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ పార్టీల నాయకులు జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్నారని ముక్తకంఠంతో జర్నలిస్టులు ఖండించారు. రాస్తారోకో తో కరీంనగర్-వరంగల్ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చేరుకొని రాస్తారోకో విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో దాడుల వ్యతిరేక కమిటీ కన్వీనర్ దేవునూరి రవీందర్,జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు కోరెం శ్రీనివాస్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు గోపు శ్రీనివాస్ రెడ్డి,సలహాదారుడు కొరిమి వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శి బూర్ల వెంకటేష్ ఉపాధ్యక్షులు నేరెళ్ల సంతోష్,తాళ్లపల్లి సాగర్,కోశాధికారి గొర్ల అనిల్,జర్నలిస్ట్ సంఘం నాయకులు పాల్గొన్నారు

## తేగడలో మహా శివరాత్రి జాతర కరపత్రాల ఆవిష్కరణ



**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల రూరల్, జనవరి 26.( మన వార్త ప్రతినిధి).**తేగడ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వారి దేవాలయంలో వచ్చే నెల ఫిబ్రవరి 15, 16 తేదీల్లో నిర్వహించనున్న మహా శివరాత్రి తేగడ జాతర–తీర్థం కార్యక్రమాల నేపథ్యంలో సోమవారం కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తేగడ గ్రామ పంచాయతీ సర్పంచ్ జమ్ముల మురళీ, ఉప సర్పంచ్ పాగా రామ్ ప్రసాద్, వార్డు సభ్యురాలు మద్ది స్వప్న పాల్గొన్నారు. గ్రామ పెద్దలు కోస రాజు కుమార్ రాజా, దినసరపు కృష్ణా రెడ్డి, సంజీవ రెడ్డి, దాట్ల వెంకటేశ్వర రాజు, పాకలపాటి సత్యనారాయణ రాజు, బండి రామకృష్ణ, దొడ్డి రామచంద్ర ప్రభు తదితరులు హాజరయ్యారు. ఆలయ నిర్వాహకులు యల్లమందల శ్రావణ్ కుమార్, శివ ప్రతాప్, నాగవేణి, భద్రయ్య, జ్యోత్స్న రమణితో పాటు ఆలయ అర్చకులు భాను ప్రకాష్ పాల్గొని మహా శివరాత్రి జాతరను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## విజ్డమ్ విద్యాభారతి విద్యాసంస్థలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




**కొడిమ్యాల జనవరి 26(మన వార్త ప్రతినిధి )** కొడిమ్యాల మండల కేంద్రంలోని విస్డం విద్యాభారతి విద్యాసంస్థలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నాటికలు మరియు ఆటల పోటీలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**శంకరపట్నం:జనవరి26(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సురేఖ,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్,పోలీస్ స్టేషన్ లో ఎస్సై శేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో వెంకటేష్,మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచులు,పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ,, సమైక్యతను,సమగ్రతను పరిరక్షిస్తూ,ప్రతి ఒక్కరి ఆత్మ గౌరవాన్ని కాపాడుతూ రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ శుభదినం సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది



**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు..**

**బెజ్జంకి, జనవరి 26( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి మండల శాఖ ఆధ్వర్యంలో 77 వ గణతంత్రదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశాన్ని సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రంగా ఆవిష్కరించిన ఈ పవిత్ర రోజున, రాజ్యాంగ విలువలకు, స్ఫూర్తికి పునరంకితమవుదాం..! అని ప్రజలందరికీ,పార్టీ శ్రేణులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ ,బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన చైర్మన్ జెల్ల ప్రభాకర్,, అక్కరవేణి పోచయ్య, లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెర్లుమద్ది గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మన వార్త ముస్తాబాద్ జనవరి 26** ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు సర్పంచ్ బైతి దుర్గమ్మ పతాకావిష్కరణ చేశారు అనంతరం గ్రామపంచాయతీ నిధులతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇండోర్ క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల శారీరక దృఢత్వం, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిండ్ల కనుకవ్వశ్రీనివాస్ వార్డు సభ్యులు బద్ద రాములు, చిర్రం మహేష్, రూప,కొమ్మెట రాజు, కోమ్మెట రాజ లింగయ్య, అంతడుపుల మంజుల దేవయ్య, కొండం విష్ణు, జంపల్లి తిరుపతి, గోక దివ్య స్వామి పాఠశాల చైర్మన్ పల్లె పూజిత గారు ప్రధానోపాధ్యాయురాలు వినీల గారు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## భద్రాచలం ఆర్‌టిసి బస్సు స్టాండ్ నుండి మేడారం బస్సుల ప్రారంభం




**భద్రాచలం, జనవరి 26. (మన వార్త ప్రతినిధి ).**తెలంగాణ రాష్ట్ర ఆర్‌టిసి భద్రాచలం బస్సు స్టాండ్ నుండి మేడారం జాతర పురస్కరించుకొని మేడారం బస్సులను స్థానిక ఎమ్ఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు ప్రారంభించారు. భద్రాచలం డిపో నుంచి బయలుదేరే ఆర్‌టిసి బస్సులను శాసనసభ్యులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి సిబ్బందికి తాళ్లూరి పంచాక్షరయ్య టీ-షర్టులు, పాకాల దుర్గాప్రసాద్ క్యాప్‌లు పంచారు. భద్రాచలం సర్పంచ్ కృష్ణ, డిపో మేనేజర్ జంగయ్య, అసిస్టెంట్ డి.ఎమ్. విజయశ్రీ, ఎమ్.ఎఫ్. శ్రీనివాసరావు తదితరులు, ఆర్‌టిసి సిబ్బంది పాల్గొన్నారు.

## వీరభద్రవరం గ్రామ పంచాయతీలో వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**–జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ సోలం హోంపతి...**



**వెంకటాపురం జనవరి 26 మనవార్త**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం గ్రామపంచాయతీలో జనవరి 26 రోజునా 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ ప్రాంగణం ఆవరణలో వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ సోలం హోంపతి,గ్రామస్తులు,స్కూల్ పిల్లలు పాల్గొన్నారు. సర్పంచ్ సొలం హోంపతి మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి,పతాక వందనం చేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం సర్పంచ్ గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. భారత రాజ్యాంగం మనకు అందించిన హక్కులు,బాధ్యతలే దేశానికి వెన్నెముక,మహనీయుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన ఈ ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం మనందరి కనీస ధర్మం అని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్‌గా తనపై నమ్మకం ఉంచిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, వీరభద్రవరం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచుతానని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. గ్రామ పారిశుధ్యం,వీధి దీపాల ఏర్పాటు,ప్రజల మౌలిక వసతుల కల్పనలో పంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడూ ముందుంటుందని సర్పంచ్ తెలిపారు. ప్రతి వార్డులో సమస్యల పరిష్కారానికి తాము నిరంతరం శ్రమిస్తున్నామని, ప్రజలు కూడా తమ గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గ్రామ ప్రజలకు, చిన్న పిల్లలకు స్వయంగా మిఠాయిలు పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశభక్తి గీతాలతో పంచాయతీ ప్రాంగణమంతా మారుమోగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ కొక్కురి మహేష్, వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బంది,సెక్రటరీ స్వరూప,బీఆర్ఎస్ నాయకులు మంచర్ల నాగేశ్వరావు,బట్ట నాగేందర్, సోలం సుధాకర్, పోడెం సురేష్,మంచర్ల నాగరాజు, యూత్ సభ్యులు,గ్రామ పెద్దలు,మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో ముదిరాజులకు స్థానం కల్పించాలి



**పెబ్బేరు. జనవరి 26 (మన వార్త ప్రతినిధి )**మున్సిపాలిటీ ఎన్నికల్లో పెబ్బేరు మున్సిపాలిటీలో వార్డు కౌన్సిలర్ సీట్ల కేటాయింపుల్లో ముదిరాజులకు అవకాశాలు కల్పించాలని పెబ్బేరు మత్స్యకార ముదిరాజ్ సంఘం నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తోడి మెగా రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. పెబ్బేరు మున్సిపాలిటీలో ముదిరాజ్ ఓటర్ లు రెండవ స్థానంలో ఉన్నామని అందువల్ల మున్సిపాలిటీ ఎన్నికలలో ముదిరాజ్ సామాజిక వర్గానికి సీట్ల కేటాయింపులు న్యాయం చేయాలని రాజకీయంగా ఎదగడానికి సహకరించాలని వారు ఎమ్మెల్యేను కోరడం జరిగింది. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్. సురేందర్ గౌడ్. ముదిరాజ్ సంఘం నాయకులు మాజీ ఎంపిటిసి చింతకాయల కర్రెన్న, గోనెల బాలస్వామి, కటికల ఆనంద్ , కటికల వినోద్, గోనెల కురుమూర్తి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్రివర్ణ అలంకరణలో దర్శనమిచ్చిన కాశీ విశ్వనాథ లింగం




**పెబ్బేరు. జనవరి 26 (మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయంలో నాగరాజు గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో గంధం, భస్మం, అరటి ఆకులతో. జాతీయ జెండా అలంకరణతో అద్భుతంగా శివ స్వాముల సౌజన్యంతో ఉదయాన్నే అభిషేకాలతో శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూజా కార్యక్రమాలు అనంతరం త్రివర్ణ పతాకం జెండా రంగులను అలంకరించారు. శివ దీక్షలు లో భాగంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కంచిరావుపల్లి గ్రామానికి చెందిన శివ స్వాములందరి సౌజన్యంతో జాతీయ త్రివర్ణ పతాకం అలంకరణ చేసినట్లు నాగరాజు గౌడ్ గురుస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాల గౌడ్ స్వామి, భరత్ గౌడ్ స్వామి, శేఖర్ స్వామి, శివ స్వాములు. గురు స్వాములు పాల్గొన్నారు.


## స్టెల్లామేరి స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**–ప్రిన్సిపల్ సిస్టర్ సుమలత...**



**బూర్గంపాడు,మనవార్త :** మొరంపల్లి బంజార స్టెల్లా మెరిస్కూల్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫాదర్ జాన్స్. స్కూల్ సిబ్బందికి,విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవానికి మరియు స్వాతంత్ర దినోత్సవానికి గల తేడాలను విద్యార్థులకు వివరించారు. ఇండిపెండెన్స్ డే అంటే స్వాతంత్రం వచ్చిన రోజు 1947 ఆగస్టు 15న మన దేశం బ్రిటిష్ వాళ్ళ నుండి విముక్తి పొందిన రోజు. కాబట్టి ఆగస్టు 15ను స్వాతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాం. రిపబ్లిక్ డే అంటే రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు 1950 జనవరి 26న అమల్లోకి రావడంతో జనవరి 26ను రిపబ్లిక్ డే గా జరుపుకుంటామని సూచించారు. ఆగస్ట్ 15న ప్రధానమంత్రి ఎర్రకోటపై జెండాను ఎగరవేస్తారని, జనవరి 26 రోజున రాష్ట్రపతి రాజ్ పత్ లో జండా ఎగరేయడం జరుగుతుందని తెలిపారు. తదుపరి స్కూల్ ప్రిన్సిపల్ సుమలత ప్రసంగిస్తూ విద్యార్థులకు 'గణం 'అంటే ప్రజలని 'తంత్ర 'అంటే ఎన్నుకోవడం. మనం పాలించే రాజులను మనమే ఎన్నుకోవడం అని అన్నారు. రిపబ్లిక్ డే అంటే రాజ్యాంగం అమలుపరిచిన రోజు కాబట్టి జనవరి 26 రిపబ్లిక్ డే జరుపుకోవడం జరుగుతుందని సూచించి విద్యార్థులకు, స్కూల్ సిబ్బంది కి మిఠాయి అందజేశారు.

## గాలిపల్లిలో ఈతరం యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక....



**ఇల్లంతకుంట,జనవరి 26 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామంలో ఈతరం యువజన సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలను మాజీ అధ్యక్షుడు గోవికారి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్ష పదవికి జరిగిన ఓటింగ్‌లో సుధగోని శ్రీనివాస్ గౌడ్ విజయం సాధించారు. తదుపరి రోజున ఇతర పదవులకు ఎన్నికలు నిర్వహించగా ఉపాధ్యక్షుడిగా ఏంద్ర పవన్,ప్రధాన కార్యదర్శిగా పిల్లి వేణు,కోశాధికారిగా అరుకుటి ఎల్లయ్య,సంయుక్త కార్యదర్శిగా కుంభం రాజు,క్రీడలు□సాంస్కృతిక కార్యదర్శిగా కేశవేణి శ్రీనివాస్ ఎన్నికైనట్లు మాజీ అధ్యక్షుడు గోవికారి నరేష్ తెలిపారు. గ్రామ యువత సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈతరం యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...



**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల, జనవరి 26. (మన వార్త ప్రతినిధి).**భద్రాద్రి జిల్లా చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ విద్యాలయం డైరెక్టర్ కొసరాజు హరి చరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థినీ–విద్యార్థులు విద్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు పరేడ్‌తో పాటు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి కళాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వర్మ రాజు, ముఖ్య అతిథులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ప్రసంగించారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులను పాఠశాల చైర్మన్ డాక్టర్ డి.ఎన్.కుమార్, డాక్టర్ ప్రతిభ, పాఠశాల ఈడీ టి.వి.పి.సి.శాస్త్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాహుల్ విద్యాలయం డైరెక్టర్ కొసరాజు హరి చరణ్, ప్రధానోపాధ్యాయులు వర్మ రాజు, సీనియర్ ఉపాధ్యాయులు ఎంవీఎల్ నరసింహారావు, గురజాల రామారావు, బోసు బాబు, క్రాంతికుమార్, ఉస్మాన్, సునీత, రమ, ఆనంద్, శ్రీధర్ బాబు, అలాగే పుర ప్రముఖులు మాతా రమణయ్య, తాతారావు, వేణుగోపాలరావు, వెంకన్న, మాధవరావు, ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**–ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హైమవతి..**




**సిద్దిపేట జిల్లా, జనవరి 26, మన వార్త ప్రతినిధి** ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు: జాతీయ జెండాను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, సోమవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్..,ఐపీఎస్ ఘనంగా జాతీయజెండానుఆవిష్కరించారు. కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ:దేశ సార్వభౌమాధికారాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడటంలో ప్రతి పోలీస్ అధికారి అంకితభావంతో పనిచేయాలని ,ప్రజల భద్రతే లక్ష్యంగా, శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతికతను జోడించిముందుకుసాగుతున్నట్లు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలనుస్మరించుకుంటూ, విధినిర్వహణలోనిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు:కార్యాలయంలో జెండా ఆవిష్కరణ అనంతరం, కమిషనర్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ప్రధాన గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. అక్కడ పోలీసు దళాల నుండి వందనాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హైమవతి,ఐఎస్ఐ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురు అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ హైమవతి, కమిషనర్ చేత ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ వేడుకల్లో అదనపు డీసీపీ ( ఎ ఆర్) సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు, ఇన్స్పెక్టర్ లు , ఎస్ ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ల సవరణ జీవోపై టీ యూ డబ్ల్యూ జె హర్షం

**–రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా.....**



**వేములవాడ జనవరి 26 (మన వార్త)**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ జీవో నెంబర్ 103 పై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. యూనియన్ జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా లు మాట్లాడుతూ గతంలో తీసుకువచ్చిన 252 జీవో పై టి యు డబ్ల్యూ జే చేసిన పోరాట ఫలితంగా జర్నలిస్టు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవరణ జీవో తేవడం, అందులో ప్రధానంగా అందరి జర్నలిస్టుల మాదిరిగానే డెస్క్ జర్నలిస్ట్ సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీచేస్తామని చేస్తున్నారని స్పష్టం చేయడం అభినందనీయం అన్నారు. మండల స్థాయి లో లక్షన్నరకు పైగా జనాభా ఉన్నచోట అదనపు కార్డులు ఇస్తామని పేర్కొనడంతోపాటు కల్చరల్, స్పోర్ట్స్, సినిమా జర్నలిస్టులకు సైతం ప్రత్యేకంగా కార్డులు జారీ చేస్తానని ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జీవో మారడం టియుడబ్ల్యూజే సాధించిన విజయంగా వారు పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో వచ్చిన 239 జీవో ప్రకారం వచ్చినన్ని అక్రిడేషన్ కార్డులు ఈ సవరణ జీవో అనంతరం కూడా ఆ స్థాయిలో రావడంలేదని విషయం తేటతెల్లమైందన్నారు. కార్డుల సంఖ్య భారీగా తగ్గనున్న నేపథ్యంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేసి 239 జీవో ప్రకారం జారీ అయిన కార్డుల సంఖ్యనే వర్తింపచేయాలని కోరారు. కేబుల్ చానల్స్, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు మరోసారి మొండిచెయ్యి గతంలో రాష్ట్రస్థాయిలో కేబుల్ ఛానల్ లకు 12 కార్డులు చొప్పున ఐ అండ్ పి ఆర్ ద్వారా జారీ చేశారని, ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఈ సవరణ జీవోలో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. యూనియన్‌గా మా అభిప్రాయాన్ని చెప్పినప్పటికీ కేబుల్ చానల్స్ విషయంలో, నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఇచ్చే కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. ఈ విషయమై సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ను వెంటనే కలిసి మరోమారు చర్చిస్తామని, అప్పటికీ స్పందించకపోతే ఈ రెండు అంశాలపై భవిష్యత్ కార్యాచరణ త్వరలో వెల్లడిస్తామన్నారు. లేనియెడల మరోసారి ఆందోళన బాటతప్పదని హెచ్చరించారు.

## వల్లంపట్ల కేరళ మోడల్ స్కూల్‌లో గణతంత్ర వేడుకలు..

**–77వ రిపబ్లిక్ డేను ఘనంగా నిర్వహించిన విద్యాసంస్థ...**



**ఇల్లంతకుంట,జనవరి 26 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామంలో కేరళ మోడల్ స్కూల్‌లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీరాముల శ్రీధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశభక్తి గీతాల నడుమ విద్యార్థులు ఆకర్షణీయమైన సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీరాముల శ్రీధర్ మాట్లాడుతూ దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే విద్యార్థులు క్రమశిక్షణ,కృషి,దేశభక్తి విలువలను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. చదువుతో పాటు నైతిక విలువలు కూడా జీవితంలో ఎంతో ముఖ్యమని ఆయన వివరించారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రెండు రోజులుగా నిర్వహించిన ఆటలు,క్విజ్ పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి,అనంతరం విద్యార్థులందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు కలిసి ఉత్సాహభరిత వాతావరణంలో గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం పాఠశాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## వల్భాపూర్ గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**–జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్...**



**ఎల్కతుర్తి, జనవరి 26 వార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్భాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, భారతదేశ రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదం పొందినప్పటికీ, 1950 జనవరి 26న అమలులోకి వచ్చి ప్రజాతంత్ర పరిపాలనకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం జనవరి 26న దేశవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి నేటికి 77 సంవత్సరాలు పూర్తయ్యాయని తెలిపారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తిని గుర్తుచేసే మహత్తర దినమే గణతంత్ర దినోత్సవమని పేర్కొంటూ, స్వేచ్ఛ, సమాన హక్కులు కల్పించడంలో డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ చేసిన విశేష కృషిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ పండుగను ఐక్యతతో జరుపుకోవడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబాల అనిల్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ 11వ వార్డ్ ఇండిపెండెన్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వేములవాడ జనవరి 26 (మన వార్త)**గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణం 11వ వార్డ్ లో ఇండిపెండెన్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జువ్వాడి ప్రశాంత్ రావు అధ్యక్షత గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి ఈ వేడుకల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ సినియర్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గడ్డం హనుమాండ్లు పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మరియు కాలనీ వాసులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవము వేడుకలు




**గజ్వేల్ జనవరి 26 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో
77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రజ్ఞాపూర్ ఏసీపీ, ఆఫీసుల్లో, నరసింహులు ,గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గజ్వేల్ సిఐ రవికుమార్ గజ్వేల్,ట్రాఫిక్, పోలీస్ స్టేషన్లో, సీఐ, మురళి, జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశమంతటా ఈరోజు ఆనందంగా జరుపు కుంటున్న గణతంత్ర దినోత్సవము ఎంతో ప్రాముఖ్యత ఉందని మనం ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాసంత్రం సిద్ధించిందని స్వాతంత్ర్య వచ్చిన స్వయం పాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని మనము కూడా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐలు రవికుమార్ ,మురళి రూరల్ సీఐ రవి రాజ్ ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అహ్మదిపూర్ గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవము వేడుకలు



**గజ్వేల్ జనవరి 26,, మన వార్త ప్రతినిధి** 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన సర్పంచ్ బ్యాగరి ప్రభాకర్ వారితోపాటు గ్రామపంచాయతీ పాలకవర్గం ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ కుమార్ స్వామి గ్రామ యువ నాయకులు పెద్దలు పాల్గొన్నారు

## షేర్ పల్లి గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవము వేడుకలు



**గజ్వేల్ జనవరి 26,, మన వార్త ప్రతినిధి** 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం శేరి పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన సర్పంచ్ అరుణ శ్రీనివాస్ వారితోపాటు గ్రామపంచాయతీ పాలకవర్గం ఉప సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ గ్రామ యువ నాయకులు పెద్దలు పాల్గొన్నారు

## నూతన మండల ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక



**శ్రీరంగాపురం జనవరి 26 : (మన వార్త ప్రతినిధి )** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో సోమవారం నాడు ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీలో ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా బాలరాజు,గౌరవ అధ్యక్షుడిగా రంగస్వామి నాయుడు,ఉపాధ్యక్షులుగా శివసాగర్,ప్రధాన కార్యదర్శిగా నారాయణ,కోశాధికారిగా నరేష్ గౌడ్,ప్రచార కార్యదర్శిగా శరత్ కుమార్,కార్యవర్గ సభ్యులు హరీష్ గౌడ్,శ్రీనివాసులు,నరేష్ ,భాష ,మదిలేటి లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలరాజు మాట్లాడుతూ శ్రీరంగాపురం మండలంలో విలేకరుల ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య ప్రెస్ క్లబ్ నూతన భవనం ఏర్పాటుకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు రవీందర్ గౌడ్,వేణుగోపాల్,వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

## సింగటం గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవము వేడుకలు



**గజ్వేల్ జనవరి 26,, మన వార్త ప్రతినిధి** 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం సింగటం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ వారితోపాటు గ్రామపంచాయతీ పాలకవర్గం పంచాయతీ సెక్రెటరీ గ్రామ యువ నాయకులు పెద్దలు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ అనుముల సంధ్యారాణి..**
**వాజేడు జనవరి 26 మనవార్త**77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చంద్రుపట్ల గ్రామపంచాయతి కార్యాలయంలోని ఆవరణలో నిర్వహించిన వేడుకకు గ్రామంలోని సర్పంచ్ అనుముల సంధ్యారాణి, ఉప సర్పంచ్ జైని ప్రసన్న, వార్డ్ సభ్యులు బాగుతూ ప్రభాకర్, ఇర్ప సత్యనారాయణ, చెన్నూరి నాగభూషణం, తొంగలి స్వరూప, గ్రామ ప్రజలు,పంచాయతీ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.వేడుకలో త్రివర్ణ పతాకాన్ని సర్పంచ్ అనుముల సంధ్యారాణి ఆవిష్కరించారు.వేడుకలలో పాల్గొన్న అందరికి మిఠాయిలు పంచారు.అనంతరం ఎంపియుపిఎస్ పాఠశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాలలో గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని క్రీడలు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## 2వ వార్డు అభివృద్ధి ధ్యేయం గోలి మమత సంతోష్



**గజ్వేల్ జనవరి 26 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గోలి మమత సంతోష్ సోమవారం ముందస్తుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 2వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు రావడం జరుగుతుందని, రెండవ వార్డు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతానని, కెసిఆర్ హయాంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఘననీయమైన అభివృద్ధి చెందిందని ప్రజలు కేసీఆర్ వైపు ఉన్నారని, రెండవ వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించాలని, సేవ చేయడానికి మీ ముందుకు వస్తున్నానని ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దే బాధ్యత మాది అని, సేవ చేయడం లో తృప్తి ఉంటుందని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రత్యక్ష రాజకీయాలకు రావడం జరుగుతుందని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు,2 వ వార్డ్ లో మంచి స్పందన ఉందని ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని అన్నారు

## జాతీయ బాలికా దినోత్సవ వారం కాంపెయినింగ్ కొత్తూరులో అవగాహన కార్యక్రమం




**– బాలల స్నేహపూరిత గ్రామమే లక్ష్యం సర్పంచ్ కట్టం నాగయ్య..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం రూరల్. జనవరి 26. ( మన వార్త ప్రతినిధి).**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం కొత్తూరులో జాతీయ బాలికా దినోత్సవ వారం రోజుల కార్యక్రమాల భాగంగా, దుమ్ముగూడెం మండలం కొత్తూరు గ్రామంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. 'ఎఫర్ట్' సంస్థ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బడిబయట పిల్లల సమస్యలపై కేంద్రీకృతమైన చర్చలు జరిగాయి.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్పంచ్ కట్టం నాగయ్య, ఉప సర్పంచ్ కోరం సత్యం, పంచాయితీ సెక్రటరీ శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు నరేష్, రాజు తదితరులు ప్రత్యేకంగా సంబోధించారు. ఈ సందర్భంగా ఎఫర్ట్ సంస్థ నుండి గోపి, నరసింహ, లీలా, లావణ్య మరియు ఇతర సిబ్బంది వివరణాత్మక అవగాహన కల్పించారు.కొత్తూరు గ్రామాన్ని బాల్య వివాహాలు, బాల కార్మికులు, బడిబయట పిల్లలు లేని 'ఆదర్శ గ్రామంగా' రూపొందించే లక్ష్యాన్ని వివరించారు. ఈ లక్ష్యం సాధనకు సంస్థ, గ్రామ ప్రజలు, పంచాయితీ సమిష్టి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమం చివరిలో, పాల్గొన్న అందరూ ఒక ప్రతిజ్ఞ చేసి, "ప్రతి బాల బాలిక విద్య హక్కును కాపాడేందుకు మేము కట్టుబడి ఉన్నాము. పాఠశాల మానేయడాన్ని నివారించడం, బాల్య వివాహాలను అరికట్టడం, మరియు మా సమాజాల్లో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం పనిచేస్తాము" అని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ వార్డు మెంబర్లు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరయ్యారు. సమస్యలపై సామూహికంగా జవాబుదారీగా వ్యవహరించాలన్న స్పృహను ఈ కార్యక్రమం కలిగించింది.

## రాజ్యాంగం తోనే స్వేచ్ఛ ,సమానత్వం



**ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలలో జెండా ఆవిష్కరించిన సర్పంచ్ జుట్టు శేఖర్..**
**ఇల్లంతకుంట,జనవరి 26 (మన వార్త ప్రతినిధి);**భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని సర్పంచ్ జుట్టు శేఖర్ అన్నారు.సోమవారం ఇల్లంతకుంట మండలంలోని పత్తికుంటపల్లి లో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ జట్టు శేఖర్ అంబేత్కర్ విగ్రహానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటికీ భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని తెలిపారు,ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్హొరచించిన రాజ్యాంగం వల్లనేహొమనందరికీ స్వేచ్ఛ ,సమాన హక్కులు,లభించాయనీ గుర్తు చేస్తూ.సర్వసత్తాక,సామ్యవాద,లౌకిక,ప్రజాస్వామ్య లోహొప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ,సమానత్వం అందించడంతో గణతంత్ర రాజ్యంగా ఏర్పాటయిందన్నారు.భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధులను స్మరించుకోవాలన్నారు.మనమందరం బాధ్యతాయుతమైన పౌరులుగా మారి,దేశ ప్రగతిలో భాగస్వాములం కావాలని,మంచి ప్రవర్తనను అలవర్చుకుని దేశ కీర్తిని పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మనోహర్ రెడ్డి,వార్డ్ సభ్యులు,సెక్రటరీ,వివిధ,యువజన,మహిళా సంఘాల నాయకులు,అధికారులు,మాజీ ప్రజప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...



**ఎల్లారెడ్డిపేట మండలం జనవరి 26 (మన వార్త)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట సీఐ బి. శ్రీనివాస్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ సిబ్బందితో కలిసి జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ ప్రాముఖ్యత, దేశభక్తి విలువలపై ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట ఎస్సై కే. రాహుల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొనగా, స్థానిక పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు మరింత శోభను చేకూర్చారు.ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో దేశభక్తి వాతావరణాన్ని సృష్టించాయని తెలియజేశారు.

## గణతంత్ర దినోత్సవం వేడుకల మధ్య మరిచిపోయిన ప్రజాస్వామ్యం: రాజా రవి



**శేరిలింగంపల్లి జనవరి 26, (మన వార్త ప్రతినిధి)**శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి గణతంత్ర దినోత్సవానీ ఉద్దేశించి జర్నలిస్ట్ రాజా రవి.ప్రతి జనవరి 26న భారతదేశం గణతంత్ర వేషం ధరిస్తుంది. రాజ్‌పథ్‌లో అద్భుతమైన పరేడ్, ఆకాశంలో యుద్ధవిమానాల గర్జన, వేదికలపై రాజ్యాంగంపై ఉత్సాహభరిత ప్రసంగాలు. ఆ రోజు దేశం మొత్తం గర్వంతో తలెత్తుతుంది. కానీ వేడుకలు ముగిసిన తర్వాత ఒక ప్రశ్న మాత్రం మిగిలిపోతుంది, ఈ గణతంత్రం సామాన్యుడి జీవితంలో ఎంతవరకు కనిపిస్తోంది? న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ఇవి రాజ్యాంగం ఇచ్చిన హామీలు. ఏడు దశాబ్దాలు గడిచినా ఇవి ఇంకా వేదికలపై వినిపించే మాటలుగానే మిగిలిపోతున్నాయి,నేలమీద అమలులో మాత్రం వెనుకబడుతున్నాయి.నేటి ప్రజాస్వామ్యం ఎన్నికల గణాంకాలకే పరిమితమవుతోంది. ఓట్లు లెక్కపెట్టడంలో అపార శ్రద్ధ చూపుతున్నాం కానీ, ఎన్నికల మధ్యకాలంలో ప్రజల గొంతులను వినడానికి మాత్రం ఆసక్తి కనిపించడం లేదు. ప్రశ్నించడనీ, స్థానిక రాజకీయ పార్టీలు,దేశద్రోహంగ భావిస్తుంది, భిన్నాభిప్రాయం భయంగా మారుతోంది.నిశ్శబ్దంతో కాదు, వాదనలతోనే గణతంత్రం బతుకుతుంది. ఆర్థిక వృద్ధి గణాంకాలు ఆకట్టుకునేలా ఉన్నా, వాస్తవ జీవితం మాత్రం భిన్నంగా ఉంది. రైతు, కూలీ, పేదవాడుహొ వీరి సమస్యలు గణతంత్ర దినోత్సవ ప్రసంగాల్లో గణాంకాలుగా మాత్రమే మిగులుతున్నాయి. వేడుకలు, వాస్తవాల మధ్య అంతరం ఏటేటా పెరుగుతోంది.బలహీనులను మరిచిపోయిన గణతంత్రం, తానూ బలహీనపడుతుంది.ప్రజాస్వామ్యానికి ఎన్నెముకైన సంస్థలు నేడు తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నాయి. స్వతంత్రత రాజీ పడితే, జవాబుదారీతనం ఎంపికగా మారితేహొ రాజ్యాంగం జీవంతమైన పత్రం కాక, కేవలం అలంకార గ్రంథంగా మారిపోతుంది.గణతంత్ర దినోత్సవం 1950లో సాధించిన విజయాన్ని మాత్రమే గుర్తు చేసే రోజు కాదు, ఈ రోజు మనం రాజ్యాంగ విలువలను ఎంతవరకు కాపాడుతున్నామో మనల్ని మనమే ప్రశ్నించుకునే రోజు. దేశభక్తి అనేది పెద్ద నినాదాలు కాదు, శబ్దభరిత ప్రదర్శనలు కాదు. అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యమే నిజమైన దేశభక్తి. రాజ్యాంగ విలువలను కాపాడటానికి అసౌకర్యాన్ని స్వీకరించడమే నిజమైన గణతంత్ర భావం.సంవత్సరానికి ఒక్కరోజు జెండాకు సెల్యూట్ చేస్తే సరిపోదు. పాలనలో న్యాయం, నాయకత్వంలో నిజాయితీ, జర్నలిజంలో ధైర్యంహొ ఇవే గణతంత్రానికి ప్రాణం.హొ గ్రామం నుంచి నగరం వరకు, కోర్టు నుంచి తరగతి గది వరకు, శీర్షికల నుంచి ఇళ్ల వరకుహొ గణతంత్రం సమానంగా అనుభూతి అయ్యే వరకూ మన సంబరాలు అపూర్ణమే.ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా,రాజ్యాంగాన్ని కేవలం గౌరవించడమే కాదు దాని అమలును డిమాండ్ చేద్దాం.రాజా రవి..

## లింగాపురం గ్రామపంచాయతీ భవనం తెల్లం వెంకట్రావు ప్రారంభించారు




**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల. జనవరి 26. ( మన వార్త ప్రతినిధి ).**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల మండలం లింగాపురం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సోమవారం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ప్రారంభోత్సవాన్ని చేపట్టారు. గ్రామీణాభివృద్ధికి మొదటి అడుగుగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాట్లాడిన తెల్లం వెంకట్రావు, "గ్రామపంచాయతీ భవనం గ్రామస్థుల అభివృద్ధికి కీలకం. ఇలాంటి సౌకర్యాలతో స్థానిక సమస్యల పరిష్కారం సులభతరం అవుతుంది" అని తెలిపారు. లింగాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గోగులోతు మంగ మాట్లాడుతూ, "ఈ భవనం పూర్తయిపోతే గ్రామస్థులకు అన్ని సేవలు ఒకే చోట అందుతాయి" అని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తడికల నరేష్, సెక్రటరీ నరసింహారావు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, చర్ల ఉపసర్పంచ్, గొంపల్లి సర్పంచ్, ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు భారీ సంఖ్యలో హాజరై ప్రోగ్రామ్‌ను స్వాగతించారు.

## మహతి విద్యానికేతన్ హై స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గజ్వేల్ జనవరి 26 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మహతి విద్యానికేతన్ హై స్కూల్ లో సోమవారం ,గణతంత్ర దినోత్సవ వేడుకలు కరస్పాండెంట్ గోపీనాథ్ శర్మ, ప్రిన్సిపాల్ షబానా ముంతాజ్ మేడం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు, ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు,విద్యార్థులు దేశ భక్తుల వేషధారణ లో ఆకట్టుకున్నారు, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సంతోషంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్ అండ్ ఆర్ కాలనీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం



**-జాతీయ జండా ఆవిష్కరించిన చింత కింది శ్రీనివాస్...**

**గజ్వేల్ జనవరి 26 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం గణతంత్ర దినోత్సవం వేడుకలు ఆర్ అండ్ ఆర్ కాలనీ ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు చింతకింది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించి జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాములు,బాబు,రాజయ్య,శ్రావణ్,మల్లేశం, యాదగిరి,రవి,శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు

## సమీకృత జిల్లా కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**సిద్దిపేట జిల్లా జనవరి 26, మన వార్త ప్రతినిధి** 77 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి జాతీయ పతాకావిష్కరణ గావించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ శాఖలఅధికారులు, సిబ్బందినుద్దేశించి మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందేలా చూడాలన్నారు.

## విద్యకు మించిన సంపద లేదు: డా.కోట రాంబాబు....

**-మీనవోలు గ్రామంలో శ్రీ భాస్కర హై స్కూల్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న డా. కోట రాంబాబు....**

**మధిర జనవరి26( మన వార్త):**ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో శ్రీ భాస్కర హై స్కూల్ నందు ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు



డా. కోట రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యకు మించిన సంపద లేదని, ప్రతి ఒక్కరికి ఉన్నది 24 గంటలే, కానీ సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఎవరైతే కష్టపడి చదువుతారో వారు ఉన్నత శిఖరాలకు వెళ్తారు అని అన్నారు. అనంతరం ఇటీవలే "నవశకం" ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండల స్థాయిలో ఏర్పాటు చేసిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో విజేతలుగా ఉన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం డా.కోట రాంబాబు ను ఘనంగా సన్మానించారు....బనిగండ్లపాడు గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు బనిగండ్లపాడు గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డా. కోటా రాంబాబు పాల్గొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర జాతీయ జెండాను వారి ఆవిష్కరించారు. భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం అని, ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించింది, వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకుంది అని, ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం వర్ధిల్లుతుండటం మనందరికి గర్వకారణం అని అన్నారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.....ఈ కార్యక్రమాల్లో ఎర్రుపాలెం ఎంఈఓ మురళీకృష్ణ, కర్నాటి సుధాకర్ రెడ్డి, బనిగండ్లపాడు సర్పంచ్ జయరాజు, నవ శకం వ్యవస్థాపకులు మేకల రమేష్, రత్న కిషోర్, సగ్గుర్తి వెంకటేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.....

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అన్నం ప్లేట్ల పంపిణీ





**మన వార్త ముస్తాబాద్ జనవరి 26** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామానికి చెందిన కట్ట మైసమ్మ జట్టు సమాజ సేవలో మరో మంచి ఉదాహరణ నిలిపింది. ఇటీవల జరిగిన పోటీల్లో రన్నర్ ఆఫ్ ప్రైజ్ మనీగా గెలుచుకున్న నగదు మొత్తాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంక్షేమానికి వినియోగిస్తూ, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం సమయంలో ఉపయోగించే అన్నం తినే ప్లేట్లను అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు గ్రామంలోని పెద్దలు కట్ట మైసమ్మ జట్టు సభ్యులను హృదయపూర్వకంగా అభినందించారు. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా కట్ట మైసమ్మ జట్టు సభ్యులు మాట్లాడుతూ, ముందు ముందు కూడా గ్రామాభివృద్ధి, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కిషన్,హరీష్,కిట్టు,నతీష్,బాబు, శ్రావణ్,ప్రశాంత్,ఆదిత్య,రాజు,వినోద్,సాయిరాం తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం లో 77వ గణతంత్ర దినోత్సవం




**సిద్దిపేట జిల్లా, జనవరి 26, మన వార్త ప్రతినిధి** 77 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి కె. హైమావతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంయుపిఎస్ బర్టన్‌గూడ పాఠశాలలో క్రీడా సామగ్రి పంపిణీ



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 26 మన వార్త :**భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బోలారం పరిధిలోని ఎంయుపిఎస్ బర్టన్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు వివిధ రకాల క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వై. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలు విద్యార్థుల సర్వాంగీణ అభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే ఉద్దేశంతో ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ పర్వదినం రోజున విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో కూడా పాఠశాల విద్యార్థుల అవసరాలకు తన వంతు సహాయ సహకారాలు కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేస్తూ, క్రీడల్లో మరింత ప్రతిభ చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్నాల కృష్ణ, చెలివెల మహేష్, శోభన్,సాయి కుమార్, శ్రీదేవి సీనియర్ లీడర్, ఆంజనేయులు, సంతోష్, మధుసూదన్ రెడ్డి, శ్రవణ్, వేణు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యను మించిన ఆస్తి మరొకటి లేదు

**-విద్యార్థులు పద్మశ్రీ చంద్రమౌళిని ఆదర్శంగా తీసుకొని చదువుకోవాలి...**

**-మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలస్వామి...**

**మధిర , జనవరి 26( మన వార్త ):**విద్యార్థులు పద్మశ్రీ గడ్డమడుగు చంద్రమౌళిని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఉన్నత



స్థానాలకు చేరుకోవాలని మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పాగి బాలస్వామి కోరారు. మధిర టీవీఎం పాఠశాల విద్యార్థిని మహమ్మద్ తభుషమ్ ఇంగ్లీష్ డిబేట్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా సోమవారం టీవీఎం పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాగి బాలస్వామి మాట్లాడుతూ, మధిర టివిఎం పాఠశాల పూర్వ విద్యార్థి గడ్డమడుగు చంద్రమౌళికి నేడు పద్మశ్రీ రావడం టీవీఎం పాఠశాలకి, మధిరకు ఎంతో గర్వకారణం అన్నారు. విద్యకు మించిన ఆస్తి లేదని,విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన తభుషమ్ ను మెమొంటో, క్యాష్ రివార్డుతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీవీఎం పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి మాధవరపు నాగేశ్వరావు, ఇంచార్జి హెచ్ఎం ఖాన్ సామాజిక సేవకులు పుల్లఖండం సత్యనారాయణమూర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొండవీటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ములకపాడు ఆసుపత్రిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం, దుమ్ముగూడెం, జనవరి 26. (మన వార్త ప్రతినిధి).**స్వతంత్ర భారతదేశం 1950 జనవరి 26న గణతంత్ర దేశంగా రూపొందించుకోవడం పరిపాలించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకునే పరిపాటి పాటిస్తామని ములకపాడు ఆసుపత్రి డాక్టర్ రుక్మాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జాతీయ పతాకం డాక్టర్ రుక్మాకర్ రెడ్డి ఆవిష్కరించారు. వేడుకల్లో ఆసుపత్రి సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంతోనే హక్కులు, పదవులు



**-విద్యార్థులకు దేశభక్తి రాజ్యాంగ పట్ల అవగాహన కల్పిస్తున్నాం...**

**-ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి శ్యామలారావు....**

**మధిర,జనవరి 26(మన వార్త):**డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంతో నే సమాజంలో హక్కులు, పదవులు,బాధ్యతలు లభిస్తున్నాయని దెందుకూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామలరావు అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు వివిధ ఆటల ద్వారా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దెందుకూరు గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావుతో కలిసి ఉపాధ్యాయ బృందం బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డి. శ్యామలరావు మాట్లాడుతూ,భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఉన్న అంబేద్కర్ ఎలాంటి పక్షపా తం లేకుండా రాజ్యాంగాన్ని రచించారన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు, విధులు ఒకదానికొకటి విడదీయరానివని, ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉంటాయన్నారు. హక్కులు పౌరుల స్వేచ్ఛ అభివృద్ధికి తోడ్పడితే, విధులు సమాజం పట్ల బాధ్యతను తెలియజేస్తాయని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు దేశభక్తిని, రాజ్యాంగం పట్ల అవగాహన కనిపిస్తూ భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,గ్రామ ఉప సర్పంచ్ రాయల ఝాన్సీ, పంచాయతీ సెక్రటరీ భాస్కర్ రావు,ఏ ఏ పి సి చైర్మన్ పగిడిపల్లి శాంతమ్మ, అంగన్వాడీ టీచర్స్,గ్రామ పెద్దలు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కట్టా గాంధీ కి ఘన నివాళ్లు అర్పించిన మాజీ ఎంపీ నామ, లింగాల కమల్ రాజు



**-కట్టా కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ...**

**కల్లూరు, జనవరి 26( మన వార్త )**బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సత్తుపల్లి నియోజకవర్గంలో ని కల్లూరు మండలం పోచారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు, మధిర మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కట్టా గాంధీ దశ దినకర్మకు మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తో కలసి హాజరై గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు అనంతరం వారి కుమారులు కట్టా పూర్ణ, సుధీర్, చందు లతో పాటు కుటుంబ సభ్యులు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వృద్ధాశ్రమంలో వెంకటయ్య ఆధ్వర్యంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కల్వకుర్తి జనవరి 26 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని వృద్ధాశ్రమంలో జండాఆవిష్కరిస్తున్న నిర్వాహకులుపీ.వెంకటయ్య. వృద్ధాశ్రమంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారంఘనంగాజరుపుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్య, వృద్ధులతో కలిసి జాతీయజెండానుఆవిష్కరించారు. అనంతరంవృద్ధులకు దుస్తులనుఅందజేశారువృద్ధులకుఅన్నివిధాలుగాఅండగాఉంటున్నట్లుపేర్కొన్నారు. వృద్ధాశ్రమనిర్వహణలోప్రభుత్వంతోపాటుసంస్థలు,మానవతావాదులు తోడ్పాటుఅందించాలనినిర్వాహకులుపీ. వెంకటయ్యకోరారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ కో-ఆర్డినేటర్ పి.పద్మ, వృద్ధాశ్రమ సిబ్బంది, వృద్ధులు పాల్గొన్నారు.

## మెగా బ్లాక్‌బస్టర్ సంబరం హిట్ మేకర్‌కు చిరు మెగా సర్ప్రైజ్ గిఫ్ట్!!



**హైదరాబాద్** మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో తెరకెక్కిన కుటుంబ వినోద చిత్రం మన శంకర వరప్రసాద్ గారు సంక్రాంతి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని అందుకుంది. ప్రపంచవ్యాప్తంగా 350 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ప్రాంతీయ చిత్రాల చరిత్రలో సరికొత్త రికార్డును నమోదు చేసింది. ఇదే సమయంలో చిరంజీవి కెరీర్‌లోనే అతిపెద్ద విజయం సాధించిన చిత్రంగా నిలిచింది. ఈ ఘన విజయాన్ని పురస్కరించుకుని దర్శకుడు అనిల్ రావిపూడికి చిరంజీవి ఖరీదైన లగ్జరీ కారును బహుమతిగా అందించారు.కారు అందుకున్న సందర్భంగా అనిల్ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ చిరంజీవికి కృతజ్ఞతలు తెలిపారు. కీలు అందజేస్తూ చిరంజీవి ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, భద్రతే ముఖ్యమని, జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని సూచనలు ఇచ్చారు. చిరంజీవి ఆప్యాయత, బాధ్యత అభిమానులను మరింత ఆకట్టుకుంది. ఈ సమయంలో చిరంజీవి సరదాగా కారు నచ్చిందా అని అడగగా, అనిల్ నవ్వుతూ సినిమాలోని పాపులర్ డైలాగ్‌ను గుర్తు చేస్తూ మెగా బహుమతి మహదానందం అంటూ స్పందించడంతో అక్కడ ఉన్నవారంతా నవ్వుల్లో మునిగిపోయారు. ఈ ఘట్టానికి సంబంధించిన చిత్రాలు, దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వేగంగా వైరల్ అవుతున్నాయి. అభిమానులు, సినీ ప్రముఖులు అనిల్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మన శంకర వరప్రసాద్ గారు విజయం ఇంకా కొనసాగుతుండటంతో చిరు □ అనిల్ కాంబినేషన్‌లో భవిష్యత్తులో మరిన్ని చిత్రాలు రానున్నాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

## అతని రికార్డు చెరిపేయడం అసాధ్యం..




**గువాహటి** న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ ఇరవైల సిరీస్‌లో భాగంగా గువాహటి వేదికగా జరిగిన మూడో మ్యాచ్‌లో భారత్ అద్భుత విజయాన్ని సాధించింది. కేవలం 8 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించిన భారత్ ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే 3–0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కేవలం 14 బంతుల్లోనే అర్ధశతకం నమోదు చేసి అంతర్జాతీయ టీ ఇరవైల్లో అత్యంత వేగంగా అర్ధశతకం సాధించిన రెండో భారత బ్యాటర్‌గా నిలిచాడు. 20 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్సర్లతో 68 పరుగులు చేసి అజేయంగా నిలిచి జట్టు విజయానికి కీలకంగా మారాడు. మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడిన అభిషేక్ శర్మ యువరాజ్ సింగ్ సాధించిన 12 బంతుల్లో అర్ధశతకం రికార్డును బద్దలు కొట్టడం అంత సులువు కాదని వ్యాఖ్యానించాడు. తన జట్టు తన నుంచి ఆశిస్తున్నది దూకుడైన బ్యాటింగ్ మాత్రమేనని, ప్రతిసారి అలాంటి ప్రదర్శన చేయడం కష్టమని తెలిపాడు. యువరాజ్ సింగ్ నెలకొల్పిన ఆ రికార్డు చెరిపేయడం అసాధ్యమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, అయితే భవిష్యత్తులో ఏమైనా జరగవచ్చని అన్నాడు. తన బ్యాటింగ్‌లో కనిపించే వేగం, వినూత్న కదలికల వెనుక ఉన్న రహస్యాన్ని కూడా అభిషేక్ వెల్లడించాడు. ఫీల్డర్లు ఎక్కడ ఉన్నారో ముందుగా గమనించి, దానికి అనుగుణంగా ఖాళీని సృష్టించుకుని షాట్లు ఆడతానని చెప్పాడు. బౌలర్ తన వికెట్ తీయడానికి ఏ విధమైన బంతి వేస్తాడో ముందే ఊహించి స్పందిస్తానని వివరించాడు. ఈ విజయంతో భారత జట్టు ఉత్సాహంతో ముందుకు సాగుతుండగా, అభిషేక్ శర్మ ప్రదర్శనపై అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఓజీ తర్వాత మరో సర్‌ప్రైజ్ పవర్ స్టార్ కొత్త సినిమా స్టార్ట్ ఎప్పుడంటే..!




**హైదరాబాద్** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పేరు తెరపై కనిపిస్తే చాలు థియేటర్లు పండుగలా మారిపోతాయి. ఆ స్థాయిలో అభిమానులను ఉర్రూతలూగించిన సినిమా ఓజీ. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం విడుదలైనప్పటి నుంచే వసూళ్ల వర్షం కురిపిస్తూ రికార్డులు బద్దలు కొట్టింది. పవన్‌ను అభిమానులు ఎప్పటినుంచో చూడాలని కోరుకున్న స్టైలిష్, పవర్‌ఫుల్ అవతార్‌లో చూపించి దర్శకుడు భారీ విజయాన్ని అందుకున్నారు. ఈ సినిమా తరువాత రాజకీయ కార్యక్రమాలతో పాటు సినిమా కమిట్‌మెంట్స్‌ను సమతూకంగా కొనసాగిస్తున్నారు పవన్ కళ్యాణ్. ప్రస్తుతం ఆయన నటిస్తున్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ చిత్రం మార్చి నెలలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలున్నట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇదే పవన్ చివరి సినిమా కావచ్చని కొంతకాలంగా ప్రచారం జరిగినా.. తాజాగా అందుతున్న సమాచారం మాత్రం అభిమానులకు అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చింది. అనూహ్యంగా పవన్ కళ్యాణ్ మరో కొత్త సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రముఖ దర్శకుడు సురేందర్ రెడ్డితో ఆయన చేతులు కలిపినట్లు అధికారికంగా వెల్లడైంది. ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి నిర్మిస్తుండగా, వక్కంతం వంశీ కథ అందిస్తున్నారు. ఈ కాంబినేషన్ ఇప్పటికే అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మార్చి నుంచే ప్రారంభం కానుంది. మొదటి షెడ్యూల్‌ను హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్లో ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. కథ, పవన్ పాత్రకు సంబంధించిన వివరాలను ఇప్పటివరకు రహస్యంగా ఉంచారు. హీరోయిన్ ఎంపికపై కూడా ఇంకా స్పష్టత రాలేదు. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు సురేందర్ రెడ్డి గత సినిమా పరాజయం తర్వాత పవన్ కోసం ప్రత్యేకంగా బలమైన కథను సిద్ధం చేసి ఆమోదం పొందినట్లు సమాచారం. అందుకే ఈ ప్రాజెక్ట్‌పై ఆయన పూర్తి విశ్వాసంతో ఉన్నారట. మొత్తానికి ఓజీతో రికార్డులు తిరగరాసిన పవర్ స్టార్ ఇప్పుడు మరోసారి అభిమానులకు అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నట్టు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. రాజకీయ బిజీ షెడ్యూల్ మధ్య కూడా సినిమాలకు సమయం కేటాయిస్తున్న పవన్ కళ్యాణ్ ఈ కొత్త సినిమాతో ఎలాంటి సంచలనం సృష్టిస్తారో చూడాల్సిందే.

## ఆటగాళ్లకు షాక్ ఇచ్చిన బంగ్లా క్రికెట్ బోర్డు మరో వివాదంతో కుదుపు!



**ముంబై** బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తీసుకుంటున్న వరుస నిర్ణయాలు ఆ దేశ క్రికెట్‌ను తీవ్ర గందరగోళంలోకి నెట్టేశాయి. ఇప్పటికే 2026 టీ ఇరవై ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి తప్పించిన నేపథ్యంలో, కొన్ని గంటల్లోనే బోర్డు మరో వివాదాస్పద నిర్ణయం తీసుకోవడం కలకలం రేపింది. ఆటగాళ్ల నిరసనకు కారణమైన ఆర్థిక విభాగం అధిపతి నజ్ముల్ ఇస్లాంను మళ్లీ అదే పదవిలో కొనసాగించడమే ఈ వివాదానికి కేంద్రబిందువుగా మారింది. ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలతోనే ఈ సంక్షోభం మొదలైంది. మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్‌ను భారత ఏజెంట్ అంటూ నజ్ముల్ ఇస్లాం ఆరోపించడం తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. అంతేకాకుండా ప్రపంచకప్ నుంచి వైదొలిగితే ఆటగాళ్లకు నష్టపరిహారం ఇవ్వాల్సిన అవసరం లేదని, సరిగా ఆడనప్పుడు వారి నుంచి డబ్బులు వెనక్కి తీసుకోవాలని వ్యాఖ్యానించారు. దీంతో మహ్మద్ మిథున్, నజ్ముల్ హొస్సేన్ శాంటో, మెహిదీ హసన్ మిరాజ్ నాయకత్వంలో ఆటగాళ్లు బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌ను బహిష్కరించారు ఆటగాళ్ల నిరసనతో ప్రసార ఆదాయం దెబ్బతింటుందన్న ఆందోళనతో బోర్డు తొలుత వెనక్కి తగ్గింది. నజ్ముల్‌ను ఆర్థిక విభాగం పదవి నుంచి తొలగించి కారణాలు చెప్పాలంటూ నోటీసు ఇచ్చింది. దీంతో న్యాయం జరిగిందని భావించిన ఆటగాళ్లు నిరసన విరమించి మళ్లీ మైదానంలోకి దిగారు. ఇదే సమయంలో భద్రతా కారణాలు చూపుతూ టీ ఇరవై ప్రపంచకప్ కోసం భారత్‌కు వెళ్లేందుకు బంగ్లాదేశ్ నిరాకరించింది. అయితే అంతర్జాతీయ క్రికెట్ మండలి మాత్రం భద్రతాపరంగా ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేసింది. ఈ పరిస్థితుల్లో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్‌ను ప్రపంచకప్‌కు ఎంపిక చేయడంతో బంగ్లా క్రికెట్‌లో అసంతృప్తి మరింత పెరిగింది. వరుస నిర్ణయాలతో బోర్డు, ఆటగాళ్ల మధ్య విభేదాలు తీవ్రంగా మారుతున్నాయని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగం పుస్తకాల పంపిణీ



**వేములవాడ జనవరి 26 (మన వార్త)**బహుజన సేన రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వేములవాడ అర్బన్ మండలంలోని సంకెపల్లి మరియు ఆరేపల్లి గ్రామ నూతన పాలకవర్గ సభ్యులకు, సంకెపల్లి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మరియు గ్రామలలోని యువజన నాయకులకు భారత రాజ్యాంగం ముఖ్య అంశాల పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా జింక శ్రీధర్ మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యానికి పునాది అయిన భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు తప్పనిసరిగా చదవాలని అన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఇచ్చిన హక్కులు, విధులు, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి అంశాలు తెలుసుకోవడం ఎంతో అవసరమని. ముఖ్యంగా యువత రాజ్యాంగ విలువలను అవగాహన చేసుకుని సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, దేశ ప్రజల హక్కులను రక్షించే మహత్తర గ్రంథమని తెలిపారు. గణతంత్ర దినోత్సవం వంటి ముఖ్యమైన రోజున రాజ్యాంగాన్ని ప్రజల దగ్గరికి తీసుకెళ్లడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన నాయకులు, జింక శ్రీకాంత్, జింక శ్రీను, ఉల్లెందుల శ్రీను గ్రామ పెద్దలు, యువజనులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు



**వేములవాడ జనవరి 26 (మన వార్త)**పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..ఆదివారం వేములవాడ పట్టణంలోని శత్రజ్ పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం అంబేద్కర్ సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు.. ఇప్పటికే నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయి తెలిపారు..ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారు సంతోషంగా తాము పదిలంగా అల్లుకున్న ఇందిరమ్మ ఇల్లు అనీ ఆనందంతో అంటున్నారని విప్ పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఆనాడు చేసినట్లుగా నేడూ గృహ ప్రవేశ సమయంలొ నూతన వస్త్రాలు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు.వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు.

## నాగులకుంట పునర్జీవ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు. జనవరి 26(మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు మున్సిపాలిటీ 11 వ వార్డు లో గల నాగులకుంటలో అమృత్ స్కీం 2.0 ద్వారా రూ. 3 కోట్ల 14 లక్షల 60 వేల రూపాయలతో చేపట్టిన పునర్జీవ పనులకు సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు శంకుస్థాపన చేశారు.దినదిన అభివృద్ధి చెందుతున్న పెబ్బేరు పట్టణంలోని మురికి ఈ కుంటలోకి చేరి గుంట పూర్తిగా కనిష్టమైపోయింది.ఈ క్రమంలో గుంట నీటిని శుద్ధి చేసి గుంటకు పునర్జీవనం ఇవ్వడానికి అమృత్ స్కీం 2.0 ద్వారా పనులు చేపట్టిన ఎమ్మెల్యే తెలిపారు.దీంతో కుంట పూర్తిగా స్వచ్ఛమైన నీటితో నిండటమే కాకుండా కొట్టడానికి శోభయామనంగా మారనిందని మినీ ట్యాంక్ బండ్ లాగా కారు ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని నాణ్యవంతంగా చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు రంజిత్, దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి. తోమలపల్లి సర్పంచ్ అశోక్ కుమార్ రామన్ గౌడ్, వెంకటేశ్వర్,సురేందర్ గౌడ్, యూత్ అధ్యక్షుడు శివకుమార్,రాజేష్,పట్టణ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 69వ జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన

### బేగంపేట్ గ్రామవాసి జనగం సాయిచరణ్




**బెజ్జంకి,జనవరి 26(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని బేగంపేట గ్రామానికి సాయి చరణ్ బెజ్జంకి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్న జనగం సాయిచరణ్ సజిఫ్ అండర్ 19 జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏ.దేవస్వామి తెలియజేశారు.ఇటీవల బెల్లంపల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి జనవరి 30 నుండి ఫిబ్రవరి 2 వరకు మహారాష్ట్ర నాగపూర్ జరిగే 69 వ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనందుకు సాయిచరణ్ ను ప్రిన్సిపల్ ,అధ్యాపక బృందం అభినందించారు.సాయి చరణ్ గతంలో వ్యాయామఉపాధ్యాయుడు వెగ్గళం సతీష్ కుమార్ వద్ద శిక్షణ తీసుకొని సాఫ్ట్ బాల్ లో రాణిస్తూ అనేక పథకాలను సాధించడం జరిగిందనీ గుర్తుచేస్తూ సాయిచరణ్ ఎంపిక పట్ల తల్లిదండ్రులు జనగశీ వసంత శంకర్, బేగంపేట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యుత్ శాఖ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ దినోత్సవ వేడుకలు



**మధిర జనవరి26( మన వార్త):**77వ రిపబ్లిక్ డే దినోత్సవ కార్యక్రమాలను మధిర సబ్ డివిజన్ కార్యాలయం నందు ఏడిఈ ఎం. అనురాధ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ నాయకులకు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనురాధ గారు మాట్లాడుతూ ఎందరో త్యాగదనులతో ఏర్పడిన స్వతంత్ర భారతావనికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విరచిత రాజ్యాంగ ఫలాలను భారతదేశంలోని ప్రతి ఒక్కరు వారి హక్కులకు భంగం కలగకుండా స్వేచ్ఛాయితంగా జీవించే మార్గం ఏర్పడిందన్నారు. అదేవిధంగా స్వాతంత్ర్య సంగ్రామానికి స్ఫూర్తినిచ్చిన వందేమాతర గేయం ఉద్భవించి 150 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన విద్యుత్ శాఖ సిబ్బంది అందరూ వందేమాతరం అని నినదించుతూ దేశం కోసం అసువులు బాసిన త్యాగమూర్తులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మధిర టౌన్, మధిర రూరల్, ఎర్రుపాలెం, మామునూరు సెక్షన్ల విద్యుత్ శాఖ సిబ్బందితోపాటు మధిర విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయం సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సొంత పార్టీలోనే వెన్నుపోటు దారులు కట్టప్పలు ఎక్కువయ్యారు వారి భరతం పడతాం

**కల్వకుర్తి.జనవరి 26 మన వార్త ప్రతినిధి** లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్తాల్ మాజీ జడ్పీటిసి దశరథ్ నాయక్ కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ పుట్టినరోజు వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కడ్తాల్ జెడ్పిటిసి దశరథ్



నాయక్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతననియోజకవర్గంలో సలార్ పూర్ గ్రామంలో మూడు పార్టీలు ఏకమై బిఆర్ఎస్ పార్టీనిఓడగొట్టడానికి చూశారని తను వెళ్లి ప్రచారం చేసి భారీ మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీని గెలిపించడం జరిగిందని అన్మాస్ పల్లి గ్రామంలో బాగా పోటీ వాతావరణం ఉంటే అక్కడికి వెళ్లి ఒకరోజు బస చేసి సర్పంచ్ శీనునుగెలిపించుకోవడం జరిగిందని తన సొంత మైసిగండిలో ఎమ్మెల్యే స్వయంగా వచ్చి నామినేషన్ వేయించడం జరిగిందని కానీ అక్కడికి వెళ్లి మాట్లాడి నామినేషన్ వేస్తే విత్ డ్రా చేయించి ఏకగ్రీవంచేయించడం జరిగిందని అన్నారు.కడ్తాల్ మండలంలో దశరథ్ నాయక్ అనే వ్యక్తి అడుగుపెడితే వైస్ ఎంపీపీ ఆనంద్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ప్రచారంచేయొద్దని సొంత పార్టీ వారే చెప్పడం జరిగిందని కడ్తాల్ రావద్దని చెప్పిన ఆ నాయకులు ఎందుకు వైస్ ఎంపీపీ ఆనంద్ ను గెలిపించుకోలేదని నిలదీశారు.కడ్తాల్ మండలంలో సుమారు 36 వేల ఓటర్లు ఉండగా అందులో ఎస్టీలు 13000 మంది బీసీలు 14,000 మంది ఎస్సీలు 7000 మందిమొత్తం34,500ఓట్లుమావేనని కానీనియోజకవర్గంలో ఒక నాయకుడు నిన్న మొన్న ప్రచారంచేయించుకుంటున్నాడని జిల్లా పరిషత్ మెంబర్ అవుతా చైర్మన్ అవుతాఅనిచెప్పుకుంటున్నాడని ఆ నాయకుడు కడ్తాల్ మండలంలో ఒక్క వార్డ్ మెంబర్ కూడాగెలిపించుకోలేదని పదికి పది ఓడిపోయిన మరి ఆయన జిల్లా పరిషత్ మెంబర్ చైర్మన్ ఎలా అవుతాడని నిరదీసిన మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాజాపూర్ తండాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు...



**చిన్న శంకరంపేట జనవరి 26 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తండా గ్రామంలో స్థానిక సర్పంచ్ ప్రియా నాయక్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆమె జాతీయ పతాకావిష్కరణ నిర్వహించి పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ ప్రియ నాయక్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ ప్రియ నాయక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని పాఠశాలలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రియా నాయక్ తో పాటు పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు ప్రవళిక, ఉపసర్పంచ్ నరేష్, తోపాటు పాలకవర్గ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు

## రెపరెపలాడిన త్రివర్ణపతాకం- వెంకటాపూర్ మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వెంకటాపూర్ రామప్ప జనవరి26 మన వార్త ప్రతినిధి**77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వెంకటాపూర్ మండలంలో సోమవారం ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, పోలీస్ స్టేషన్, పార్టీ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు .విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో విద్యార్థుల నృత్యాలు, ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఆటల పోటీలు, నృత్యాలు, ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాలంపేట గ్రామంలో జర్నలిస్ట్ కాలనీలో జాతీయ జెండాను సీనియర్ జర్నలిస్టు పిల్లలమర్రి శివ ఆవిష్కరించారు కార్యక్రమంలో జర్నలిస్టులు కందికొండ అశోక్ రంగిశెట్టి రాజేందర్,మామింన్ల సంపత్, ప్రశాంత్, శంకర్, సారంగం, ధర్మ తేజ, వినయ్, యోగి విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ ను కలిసిన కిరాణా అసోసియేషన్



**గజ్వేల్ జనవరి 26 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వెంకట గోపాల్ ను సోమవారం గజ్వేల్ కిరాణా అసోసియేషన్ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సిద్ది బిక్షపతి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించి ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో తోట బిక్షపతి, ఎన్ సీ శ్రీనివాస్,మెట్ రాములు,శ్రీనివాస్,శ్రీహరి,రాములు, తదితరులు పాల్గొన్నారు

## గజ్వేల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**-స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా ఆవిష్కరణ...**

**గజ్వేల్, జనవరి 26 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్వర్ణకార సంఘం భవనం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ భవనంపై భారత జాతీయ పతాకాన్ని సంఘ అధ్యక్షుడు బాల్ చారి ఘనంగా ఆవిష్కరించారు. దేశ భక్తి భావం ఉట్టిపడేలా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సంఘ సభ్యులు, కార్యవర్గ సభ్యులు జాతీయ జెండాకు సెల్యూట్ చేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను కాపాడుతూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం కార్యవర్గ సభ్యులు మురళి చారి, చంద్రశేఖరచారి, ఆంజనేయులు చారి, శ్రీనివాసాచారి, నరసింహాచారి, రమణాచారి, శ్రీకాంతాచారి, సుదర్శన్ చారి, సత్యం చారి, సంఘ పెద్దలు మరియు తోటి స్వర్ణకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు.

## సర్ పల్లి తండాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా సర్పంచ్ చందర్ నాయక్ కు కేజీబీవీ గన సన్మానం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ (మనవార్త ) జనవరి 26** సిరికొండ మండలం సర్ పల్లి తండ గ్రామపంచాయతీ సర్పంచ్ చందర్ నాయక్ ను 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొని కేజీబీవీ కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తర్వాత సర్పంచ్ చందర్ నాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత శ్రీ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారిని స్మరించుకుంటూ 1950 జనవరి 26 మన దేశానికి రాజ్యాంగం అమలులోనికి వచ్చిందని అన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిందని రాజ్యాంగ విలువలను కాపాడుతూ గ్రామ అభివృద్ధికి అందరు కలిసి పనిచేయాలని తెలిపారు. విద్యాభివృద్ధి సమాజ పురోగతికి పునాదిగా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కళ్యాణ్, వార్డు సభ్యులు యువకులు కలిసి కేజీబీవీ అధ్యాపక సిబంది తదితరులు పాల్గొన్నారు.

## ఉషోదయ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ గ్రామానికి స్వర్గపురి వాహనం



**మొయినాబాద్ జనవరి 26:మన వార్త ప్రతినిధి** శ్రీరాంనగర్ గ్రామానికి స్వర్గపురి వాహనం అందించిన ఉషోదయ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతు 26 జనవరి గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వర్గపురి వాహనం గ్రామానికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఉషోదయ ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ – దొడ్డి శ్రీశైలం, వైస్ ప్రెసిడెంట్ కర్ణం శశిధర్ రెడ్డి,ఉషోదయ సభ్యులు మరియు గ్రామ సర్పంచ్ ఏర్పుల గీత మహిపాల్ ఉప సర్పంచ్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి సుమలత మెయిన్ రెడ్డి మరియు వార్డు సభ్యులు గ్రామస్తులు గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు అందరూ ఒక కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 26 (మన వార్త ప్రతినిధి):**77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, డిసిపి ఎ భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతినిహావివరించారు. అనంతరం ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ తో కలిసి కులాంతర వివాహ పథకం కింద ఒక్కొక్క జంటకు 2 లక్షల 50 వేల రూపాయల చొప్పున 3 సంవత్సరాల పాటు ఫిక్స్ డిపాజిట్ చేసిన బాండ్లను 5 జంటలకు అందజేశారు. వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 9 మంది అర్హులైన రైతులకు రాయితీపై పవర్ స్నాప్సాక్ ప్రేయర్లు, రోటవేటర్లు, పవర్ టిల్లర్లు అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, యువత, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామాయంపేటలో కాంగ్రెస్ కు షాక్ జొన్నల బాలకృష్ణ బీఆర్ఎస్ లో చేరిక...

**రామాయంపేట జనవరి 26 ( మన వార్త ప్రతినిధి)** రామయంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జొన్నల బాలకృష్ణ (బాలు) కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి నేడు



మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు, పార్టీలో చేరిన బాలకృష్ణకు మాజీ మంత్రి హరీష్ రావు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ అన్ని మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ప్రతి కార్యకర్త పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కంటారెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పుట్టి యాదగిరి, కన్నాపురం కృష్ణ గౌడ్, అస్నోద్దీన్, బాసం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జాలిగామ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**గజ్వేల్ జనవరి 26 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ తాళ్ల సునీత ఆంజనేయులు మాట్లాడుతూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందుతూ బాధ్యతలను నెరవేర్చాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమురయ్య, వార్డ్ సభ్యులు ఎల్లం, కరుణాకర్ గంగాల కృష్ణ శాంతం రాధా కాశమైన నరసవ్వ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపక బృందం విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సంకాపూర్ తండాలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు....



**నార్సింగి జనవరి 26 ( మన వార్త ప్రతినిధి)** నార్సింగ్ మండలం సంకాపూర్ తండాలో స్థానిక సర్పంచ్ మహేందర్ సింగ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మహేందర్ సింగ్ జాతీయ జెండా ఆవిష్కరించారు గ్రామంలోని పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు తన సొంత డబ్బులతో బహుమతులను అందజేశారు అనంతరం ఉపసర్పంచ్ నరేష్ తో పాటు పాలకవర్గ సభ్యులను ఆయన శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ మహేందర్ సింగ్ మాట్లాడుతూ సంకాపూర్ తండాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాలలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేందర్ సింగ్ తో పాటు ఉ పసర్పంచ్ నరేష్ పాలకవర్గ సభ్యులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## తెలంగాణ ముదిరాజ్ సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గా శానబోయిన అశోక్ ముదిరాజ్



**ములుగు జనవరి 26 మన వార్త ప్రతినిది** ములుగు జిల్లా ఇంచర్ల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ "శ్రమశక్తి" అవార్డు గ్రహీత, మాజీ ఎంపీటీసీ శానబోయిన అశోక్ ముదిరాజ్ PDSU,CITU, ఆర్గనైజేషన్ లో సోషల్ వర్కర్ గా, కార్మిక సంఘాల నాయకునిగా, రాష్ట్ర స్థాయిలో పనిచేసిన ఉద్యమ నాయకులు రాష్ట్రంలో మంచి పరిచయాలు పేరు ప్రఖ్యాతులుగల నాయకుడు ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు.. ముదిరాజ్ లు రాష్ట్రం లో బిసి కులాల లో అత్యధిక జనాభా కలిగిన కులం,రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ లను రాజకీయం గా,ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేయాలని కృత నిశ్చయం తో ఉన్నందున.. ముదిరాజ్ సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గా శానబోయిన అశోక్ ముదిరాజ్ ను నియమిస్తూ,ఈ సందర్భంగా ఉత్తర్వులు ప్రకటించనైనది. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్ల రాజన్న పాల్గొన్నారు.

# చిన్న శంకరంపేటలో జాతీయ జెండాకు అవమానం....



**చిన్న శంకరంపేట జనవరి 26 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాకు అవమానం జరిగింది ఈ జి ఎస్ కార్యాలయం వద్ద ఎంపీడీవో దామోదర్ జండా ఆవిష్కరించే క్రమంలో జండా దారం ముడిచిక్కుకొని జాతీయ జెండా కింద పడిపోయింది దీంతో సిబ్బంది అప్రమత్తమై వెంటనే జెండాను పైకి తీసి ముడి విప్పి మరోసారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, పక్కనే ఉన్న మహిళా సమైక్య భవనం వద్ద ఏపీఎం రాములు జెండాను ఆవిష్కరిస్తున్న క్రమంలో జండాకు కట్టిన ముడి వీడకపోవడంతో జెండాను కిందికి తీసి సరిచేసి ఎగరవేశారు దీంతో గణతంత్ర వేడుకలలో పాల్గొనందుకు వచ్చిన ప్రజాప్రతినిధులు ఇతర శాఖల అధికారులు అసహనం వ్యక్తం చేశారు జాతీయ జెండాను ఆవిష్కరించేందుకు సరైన ఏర్పాట్లు చేసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కొడిమ్యాల, జనవరి 26: మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ (టి యు డబ్ల్యూ జె హెచ్143) ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చొక్కాల మహిపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, రాజ్యాంగ ప్రాముఖ్యత, ప్రజాస్వామ్య విలువలపై వక్తలు ప్రసంగించారు. దేశాభివృద్ధిలో మీడియా పాత్ర అత్యంత కీలకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్లగట్ట గంగాధర్‌తో పాటు విలేకరులు రమేష్, గణేష్, కృష్ణ, సూర్య, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాం ప్రసాద్, ఎమ్మార్వో కిరణ్ కుమార్, ఎంపీఓ భగవత్, ఆర్ఐ కరుణాకర్, సీనియర్ అసిస్టెంట్ సురేష్, ఏపీవో సతీష్, కిరణ్, మహేష్, లత, మల్లేశం, సురేష్ తదితర అధికారులు హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# మేడిపల్లి ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**–జెండా ఆవిష్కరణ చేసిన ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వడ్డేమాను సుందర్...**




**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 26, మనవార్త.**భారత 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం నాడు మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వడ్డేమాను సుందర్ జాతీయ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చిర్ర శ్రీధర్ రెడ్డి, సుందర్ లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగామని భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు సమాజిక న్యాయం జరుగుతుందని రాజ్యాంగా ఫలాలు అన్ని వర్గాలకు అందేలా మీడియా పాత్ర ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు కల్వారి ఎల్లయ్య, కోశాధికారి మారాటి మల్లేష్, సంయుక్త కార్యదర్శులు చిన్నం మధు,నీరుడు అంజన్, కార్యవర్గ సభ్యులు బుషా గణేష్,శేరి కరుణాకర్ రెడ్డి, సభ్యులు సీహెచ్ రవి కుమార్,కొండకింద సురేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో గణతంత్ర వేడుకలు..



**–జాతీయ జెండా ఎగరేసిన యేబూసీ సంపత్...**

**జమ్మికుంట జనవరి 26 ( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు సొడమల్ల యోహన్,ప్రధాన కార్యదర్శి యెబూసి సంపత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.కార్యదర్శి సంపత్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు .ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఏబూసి సంపత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, అరికెల భానుచందర్, సహాయ కార్యదర్శి ఖాజా ఖాన్, దొడ్డే రాజేంద్ర ప్రసాద్,కందుకూరి రాజు, కొక్కుల శ్రీరాములు, శ్రీరాము, నాగపురి రాజు, వంశిక్రిష్ణ,రాజేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ప్రోత్సాహంగా క్రికెట్ పోటీ



**చందుర్తి, జనవరి 26, మన వార్త.**చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామంలో రిపబ్లిక్ డే(ఘనతంత్ర దినోత్సవం) సందర్భంగా గ్రామంలోని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ గ్రామానికి చెందిన నిట్టు మల్లేశం స్పాన్సర్ గా గ్రామ సర్పంచ్ నరాగుల వాణి – గంగస్వామి ఆధ్వర్యంలో క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. క్రికెట్ పోటీలో మొదటి బహుమతి శ్రీరాముల సూరజ్ జట్టు , రెండవ బహుమతి గుండెకార్ల రజినీకాంత్ జట్టు, గెలుపొందరు.గెలిచినా జట్టు లకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ గ్రామంలోని క్రీడాలకు,క్రీడాకారులకు తన ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ వాణి– గంగస్వామి మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ గ్రామంలో క్రికెట్ పోటీని నిర్వహించడం తను కూడా పోటీలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.అలాగే ప్రోత్సాహన్ని అందించిన నిట్టు మల్లేశం ని సర్పంచ్ మరియు క్రీడాకారులు శాలువాతో సత్కారించి అభినందించారు.గ్రామంలోని యూవత మత్తుకు,మధ్యానికి బానిసలూ అవ్వకుండా క్రీడాలపై దృష్టి పెట్టాలని,క్రీడాకారులకు తమ సహాయ సహకారాలు ఎల్లపుడు అందిస్తామని సర్పంచ్ తెలిపారు.

## మన వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన చందుర్తి మండలం ఎస్సై రమేష్...



**చందుర్తి, జనవరి 26, (మన వార్త)**చందుర్తి మండల పోలీస్ స్టేషన్ లో సోమవారం ఎస్సై జిల్లెల్ల రమేష్ మన వార్త రూపొందించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ, నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని, సమాజానికి, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన భూమిక పోషిస్తున్నా యని అన్నారు.ఎవరికి భయపడకుండా నిర్భయంగా, నిస్సంకోచంగా, వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. ప్రజలందరి ఆదరాభిమానాలతో పత్రికా రంగంలో నూతన ఒరవడితో అనధికాలంలోనే విశ్వసనీయమైన సమాచారాన్ని అందించే పత్రికల్లో మన వార్త పత్రిక ఒకటి అని తెలిపారు మనవార్త పత్రిక యజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతీయ జెండాకు గౌరవ వందనం చేసిన పెయింటర్



**శంకరపట్నం:జనవరి26(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాకు ఓ పెయింటర్ గౌరవ వందనం చేసిన సంఘటన సోమవారం జరిగింది. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేస్తుండగా అక్కడే పాఠశాల భవనానికి పెయింట్ వేస్తున్న కనకం చంద్రశేఖర్ అనే పెయింటర్ జాతీయ జెండాకు పనులు ఆపివేసి గౌరవ వందనం చేశాడు. దేశభక్తి మీద ఉన్న గౌరవాన్ని ఆయన చాటి చెప్పాడు.

## సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం..



**జమ్మికుంట, జనవరి 26( మన వార్త ప్రతినిధి):**భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని పుట్టపర్తి ప్రశాంతి నిలయం నుండి సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథము బయలుదేరి సోమవారం జమ్మికుంట పట్టణానికి చేరుకుంది. అయ్యప్ప స్వామి దేవాలయం నుండి కాన్వాయ్ తో బైక్ ర్యాలీ నిర్వహించుకుని పూర్ణకుంభ స్వాగతం తో జమ్మికుంట పట్టణ పురవీధుల మీదుగా అంగరంగ వైభవంగా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి చెప్పిన ప్రతి ఒక్కరూ నడుచుకుంటే సమాజం బాగుపడుతుందని సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ తెలిపారు. ఈరోజు ఈ రథోత్సవ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రముఖ వ్యాపారవేత్తలు,వైద్యులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు జమ్మికుంట ప్రజలు బాటసారులు ఎంతో ఉత్సాహంగా స్వామివారిని దర్శించుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆవాస విద్యారణ్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఘోష్ నిర్వహించి ప్రజల్ని ఆకట్టుకున్నారని 1500 మంది స్వామివారిని దర్శించుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి పైన స్వామివారి దివ్య అనుగ్రహ ఆశీస్సులు ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థిస్తూ వేడుకున్నట్లు తెలిపారు.

## పాతర్లపేల్లి లో గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**ఇల్లందకుంట,జనవరి26( మన వార్త ప్రతినిధి):**పాతర్లపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం అనంతరం పాఠశాలలోని పిల్లలకు ఉపసర్పంచ్ చల్లూరి కుమార్ బుక్ లు , పెన్ను లు అందిజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి వెంకటరమణ రెడ్డి , కార్యదర్శి కామిశెట్టి శ్రీకాంత్,వార్డ్ మెంబర్స్ కోడం నవీన్ చల్లూరీ ఈశ్వరమ్మ ,చల్లూరి రేణుక ,చల్లూరి మొగిలి ,రామ్ శ్రావణ్, మొలుగు అఖిల, కోడం రోహిణి ,వాసు, శివకృష్ణ, సంపత్,శ్రీధర్,కిరణ్,శ్రీనివాస్,చిరంజీవి, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ ప్రైవేట్ ఉద్యోగులకు రూ.10 లక్షల బీమా..



**–భీమా బాండ్ పత్రాలు అందజేత...**

**జమ్మికుంట, జనవరి 26( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట ఫర్టిలైజర్ షాప్స్ అసోసియేషన్, మండల వ్యవసాయ అధికారి సౌజన్యంతో జమ్మికుంట అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ బృహత్తర కార్యక్రమం చేపట్టింది. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలో అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ జమ్మికుంట మండల అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క ఎంప్లాయ్ కి రూ.10 లక్షల చొప్పున 80 మంది సభ్యులకు భీమా చేయించారు. ఇందుకు సంబంధించి ఇన్సూరెన్స్ బాండ్ పత్రాలను ఉద్యోగులకు అందజేశారు. ఈ సందర్భంగా అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ తమకోసం, తమ కుటుంబాల భద్రత కోసం ఆలోచించిన అసోసియేషన్ వారికి, ఏవో కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్పందన బ్లడ్ సెంటర్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆపదలో ఉన్నవారికి రక్తం అందించి ప్రాణాలు నిలబట్టే పవిత్ర కర్తవ్యానికి కట్టుబడి 15 మందితో బ్లడ్ డొనేషన్ క్యాంప్ చేపట్టారు. కార్యక్రమంలో రాజు, పిట్టల మధు, చిలక శివ, రాజేష్, నవీన్ గౌడ్, సీ హెచ్ ఉపేందర్, పెద్ది సంతోష్, అంబీర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ అధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**జమ్మికుంట, జనవరి 26( మన వార్త ప్రతినిధి):**వాసవి క్లబ్ జమ్మికుంట వారు గణతంత్ర దినోత్సవ వేడుకలు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్ షాపు వద్ద జాతీయ పతాకా విష్కరణ జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ మన భారత రాజ్యాంగశీ అమల్లోకి వచ్చిన సువర్ణ దినం కావున జెండా ఆవిష్కరణ జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్, ప్రధాన కార్యదర్శి రేణికుంట రాజు, ఆర్థిక కార్యదర్శి అయితు శ్రీనివాస్, ఐపీసి గంప సురేందర్, జిల్లా వైస్ గవర్నర్ తంగళ్ళపల్లి రాజా భాస్కర్, గో సేవ కోఆర్డినేటర్ రావి కంటి నీలకంఠం, సీ ఏం ఆర్ ఇంచార్జ్ రావికంటి మధుబాబు, క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీలు సుద్దాల శ్రీనివాస్, గందె ప్రవీణ్ కుమార్, అయిత సుధాకర్ ,లంకెలపల్లి శరత్, ZC అయితు రమేష్, వాసవి క్లబ్ సభ్యులు మరియు పట్టణ ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

## కాకతీయ కాలనీ ఫేస్ 2 లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**–జెండా ఆవిష్కరణ చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవిగౌడ్...**





**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 26, మనవార్త.**బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల డివిజన్ కాకతీయ కాలనీ పేస్ 2 లో కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవిగౌడ్, బీఆర్ఎస్ యువజన నాయకుడు కొత్త సాయిగౌడ్ లు విచ్చేసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం మన దేశ స్వాతంత్ర్యానికి, రాజ్యాంగ విలువలకు ప్రతీకగా నిలిచిన గొప్ప దినమని పేర్కొన్నారు. ఈ రోజు మనం గర్వంగా, గౌరవంగా జరుపుకుంటున్న గణతంత్ర దినోత్సవం త్యాగం, ధైర్యం, కర్తవ్యబద్ధతలను ప్రతి పౌరుడికి గుర్తు చేస్తుందని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించారని, వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు భాస్కర్ చారి, కేదారి, అధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు గిరిధర్, భాస్కర్, కోశాధికారి మహేందర్, కన్వీనర్ రామ్ చరణ్, సంయుక్త కార్యదర్శి ప్రవీణ్, సత్యనారాయణ, మహేందర్, సిద్దిరాజు విక్రమ్, దేవేందర్, కాలనీ మహిళలు అనురాధ, అంజమ్మ, లతా తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్..



**జమ్మికుంట, జనవరి 26( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ లో సానిటరీ ఇన్స్ పెక్టర్ గా పనిచేస్తున్న పి మహేష్ ఉత్తమ ఉద్యోగిగా సోమవారం కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. వార్డులలో ఉన్న చెత్తను తొలగించడంలో చెత్తను రెడ్యూస్ చేయడంలో ఆయన చేస్తున్న పలు కార్యక్రమాలకు అత్యున్నత పురస్కారం దక్కిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వార్డులలో మున్సిపల్ కార్మికులు చెత్తను సేకరించి ప్రజలు ఆరోగ్యాలను కాపాడెందుకు చేస్తున్న ముఖ్య వ్యక్తులలో మహేష్ ఒక్కరు అని చెప్పారు.ఈ పురస్కారం మహేష్ కు అందడం హర్షనీయమని ఇలాంటి మరెన్నో పురస్కాలను అందుకోవాలని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని తిరిగి అందుకున్నారు. మహేష్ కు పురస్కారం అందడం పట్ల మున్సిపల్ కార్యాలయంలోని పలు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, సానిటరీ ఇన్స్ పెక్టర్ సదానందం, ఈఈ శ్రీకాంత్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ రిపబ్లిక్ డే వేడుకలు..



**కరీంనగర్, జనవరి 26( మన వార్త ప్రతినిధి):** 77వ రిపబ్లిక్ దినోత్సవంను పురస్కరించుకొని జ్యోతి నగర్ లో వివేకానంద విగ్రహం వద్ద 50వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రాపర్తి విజయ జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం మాజీ కార్పొరేటర్ రాపర్తి విజయ మాట్లాడుతూ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పట్టణ ప్రజలకు , స్థానిక 50 వ డివిజన్ ప్రజలకు మరియు ప్రజా ప్రతినిధుల అందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలుపుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్క పౌరుడు గౌరవించి ఆచరించాలని తెలపడం జరిగినది గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయునిలో దేశభక్తి, బాధ్యత భావనను మరింత బలపరిచే గొప్ప పర్వదినమని పేర్కొన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, విధులను నిబద్ధతతో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక సమానత్వం, న్యాయం, అభివృద్ధి లక్ష్యాలను మరింత విస్తృతంగా ప్రజల వరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని దేశ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆమె అభిప్రాయపడ్డారు..ఈ రిపబ్లిక్ డే వేడుకలలో 50వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రాపర్తి విజయ,బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,రాపర్తి ప్రసాద్ , పవన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డులో డాక్టర్ సురంజన్ ప్రచారం..



**జమ్మికుంట, జనవరి 26( మన వార్త ప్రతినిధి):**16వ వార్డులో డాక్టర్ సురంజన్ ప్రచారం చేశారు.జమ్మికుంట పట్టణంలోని 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను ఖచ్చితంగా పోటీ చేస్తున్నానని డాక్టర్ సురంజన్ స్పష్టం చేశారు.జమ్మికుంట అభివృద్ధే తన ధ్యేయం, లక్ష్యం అని డాక్టర్ సురంజన్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే తనను రాజకీయాల్లోకి తీసుకొచ్చాయని వెల్లడించారు. వైద్య వృత్తి ద్వారా ఇప్పటివరకు అనేక మంది నిరుపేదలకు సేవలందించిన తాను, ఇకపై అభివృద్ధి దిశగా రాజకీయాల్లో ముందడుగు వేస్తున్నానని తెలిపారు.హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఒడితల ప్రణవ్ నేతృత్వంలో పనిచేయడమే తన ధ్యేయమని, పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ భావనలే తనకు మార్గదర్శకమని డాక్టర్ సురంజన్ అన్నారు.16వ వార్డులో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు పొనగంటి మల్లయ్య,సతీష్ రెడ్డి, దేశిని కోటి, వాసాల రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం..



**జమ్మికుంట, జనవరి 26( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయాలు,కళాశాలలు,పాఠశాలలు,ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు.పోలీసు స్టేషన్ లో సీఐ రామకృష్ణ,మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహమ్మద్ అయాజ్,తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకట్ రెడ్డి,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పద్మావతి, వ్యవసాయ మార్కెట్ కార్యాయలం లో చైర్మెన్ స్వప్నా సదానందం, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ప్రిన్సిపాల్లు, ప్రధానోపాధ్యాయులు, కుల సంఘాలు, ఆటో యూనియన్, మహిళా సంఘాలు, యువజన సంఘాలు,యూనియన్ల,ఆధ్వర్యంలో వాడవాడలా జెండాలను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## అగ్రహారం ఈవో నాగారపు శ్రీనివాస్ ముందస్తు పదవీ విరమణ



**వేములవాడ జనవరి 26 మన వార్త)**ఉద్యోగ రీత్యా తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి, ఎలాంటి రిమార్కులు లేకుండా పదవీ విరమణ పొందడం అదృష్టమని దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎన్. సుప్రియ అన్నారు. సోమవారం కరీంనగర్‌లోని సహాయ కమిషనర్ కార్యాలయంలో అగ్రహారం శ్రీ హనుమాన్ సంతోష్ మాత దేవాలయం కార్యనిర్వాహక అధికారి (ఈవో) నాగారపు శ్రీనివాస్ పదవీ విరమణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వాస్తవానికి ఆయన ఈ నెల 31న పదవీ విరమణ చేయాల్సి ఉండగా, త్వరలో జరగనున్న సమ్మక్క–సారలమ్మ జాతర విధులను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ౹ఈ సందర్భంగా ఈవో శ్రీనివాస్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఏసీ సుప్రియ మాట్లాడుతూ.. శ్రీనివాస్ తన సుదీర్ఘ సర్వీసులో అత్యంత క్రమశిక్షణతో విధులు నిర్వహించి పైఅధికారుల మన్ననలు పొందారని కొనియాడారు. విధి నిర్వహణలో ఆయన కనబరిచిన అంకితభావం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ, జగిత్యాల ఇన్ స్పెక్టర్ రాజమౌళి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, ఏసీ కార్యాలయ సిబ్బందితో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఈవోలు, అర్చకులు పాల్గొన్నారు.

## యెన్కెపల్లి 11 వ వార్డ్ అభివృద్ధి నా లక్ష్యం



**– మన గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందాం...**

**– యెన్కెపల్లి కౌన్సిలర్ అభ్యర్థి డప్పు ఆనంద్ ...**

**మొయినాబాద్: జనవరి 26 మన వార్త ప్రతినిధి** గ్రామ ప్రజలకు కష్టమొస్తే ముందుంటా గ్రామాభివృద్ధికి తోడుంటానని, ప్రజల ఆశీర్వాదంతో కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని కౌన్సిలర్ అభ్యర్థి డప్పు ఆనంద్ తెలిపారు. సోమవారం ఉదయం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా 11వ వార్డు సభ్యులందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా డప్పు ఆనంద్ మాట్లాడుతూ... ప్రతీ కుటుంబం లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తాగునీరు, నాణ్యమైన వీధిలైట్లు, సిమెంట్ రోడ్లు, స్వచ్ఛ గ్రామ పథకం అమలు, కాలువల మరమ్మత్తులు, చెత్త సేకరణ నిరంతర సేవలు,వృద్ధులు వికలాంగులకు సులభమైన ఫించన్ సేవలు, మహిళా సంఘాల బలోపేతం వంటివి తన ప్రాధాన్యతల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ నిధులను వినియోగించి ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు, 11వ వార్డ్ అభ్యర్థిగా నేను బరిలోకి దిగుతున్న నన్ను ఆశీర్వదించండి గెలిపించండి, అభివృద్ధి చేసిన చూపుతా అని డప్పు ఆనంద్ తెలిపారు.